తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




బుధవారం జనవరి 14, 2026 | సంపుటి :03 | సంచిక :194 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# ప్రతి కుక్క కాటుకు..

## భారీ జరిమానా: రాష్ట్రాలకు సుప్రీంకోర్టు హెచ్చరిక





దిల్లీ: వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. పేజి 2లో ▶

# ఇరాన్‌లో ఆందోళనలు: వందలు కాదు..




ఇరాన్‌లో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనల్లో భారీ సంఖ్యలో మరణాలు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఆరు వందల మందికి పైగా చనిపోయినట్లు అధికారిక సమాచారం రాగా..

2లో

# సార్లంకపల్లె అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉండాలి:

## సీఎం చంద్రబాబు ఆదేశం



- నగదు సాయం: ప్రమాదంలో సర్వం కోల్పోయిన ప్రతి కుటుంబానికి తక్షణ సాయంగా ₹25,000 నగదు అందజేస్తున్నారు.
- కొత్త ఇళ్లు: ఇళ్లు కోల్పోయిన 38 కుటుంబాలకు శాశ్వత ప్రాతిపదికన కొత్త ఇళ్లను మంజూరు చేయాలని సీఎం ఆదేశించారు.
- తాత్కాలిక వసతి: ఇళ్లు పూర్తయ్యే వరకు బాధితులకు అవసరమైన వసతి, భోజన సదుపాయాలు మరియు ఇతర నిత్యావసరాలను అందించాలని స్పష్టం చేశారు.

2లో

# 18న మేడారం తరలి వస్తున్న ప్రభుత్వం

అభివృద్ధి పనులకు సిఎం చేతులమీదుగా ప్రారంభం
ఆదేరోజు కేబినేట్ భేటీ కూడా ఇక్కడే ఏర్పాటు
ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క





మేడారంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ. 260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంటే.. ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వమే మేడారంనకు తరలి వస్తుందన్నారు. మేడారం వచ్చే భక్తులకు త్వరితగతిన అమ్మవార్ల దర్శనం జరిగేలా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులను ఆదేశించారు సీతక్క. కనీసం మూడు రోజుల పాటు సంప్రదాయ భక్తులు మేడారంలోనే బస చేస్తారని వివరించారు. అందుకు వారికి అవసరమైన వసతులను కల్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా, తాగునీరు, శానిటేషన్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారామె. అలాగే.. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు స్పష్టం చేశారు మంత్రి. సామాన్య భక్తులు ఆర్టీసీ బస్సుల్లో తరలివస్తారని.. ఈ మార్గంలో నడిచే బస్సుల పర్యవేక్షణ ఉండాలని ఆర్టీసీ సంస్థ ఉన్నతాధికారులకు సూచించారు.

# ఆ రెండు కేసుల విచారణకు.. సజ్జనార్ నేతృత్వంలో సిట్



హైదరాబాద్: నారాయణపేట జిల్లా మద్దూర్, హైదరాబాద్ సీసీఎస్‌లో నమోదైన కేసులపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కావలి వెంకటేశ్ అనే వ్యక్తి సీఎం ఫొటోలను అసభ్యకరంగా రూపొందించి వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. దీనిపై కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 11న కేసు నమోదైంది.

తాజాగా మహిళా ఐఏఎస్‌ను కించపరుస్తూ వార్తలను ప్రచారం చేయడంపై సీసీఎస్‌లో కేసు నమోదు చేశారు.

పేజి 2లో ▶

# సంక్రాంతి నాటికి రూ.10వేల కోట్లకుపైగా చెల్లింపులు పూర్తవుతాయి: నాదెండ్ల మనోహర్



తెనాలి: ఖరీఫ్ సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 50 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యానికి గాను, రాష్ట్రంలో ఇప్పటివరకు 6,76,848 మంది రైతుల నుంచి 41.27 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇప్పటికే రూ.9,789 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశామన్నారు. సంక్రాంతి పండుగ నాటికి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రూ.10,000 కోట్లకు పైగా ధాన్యం కొనుగోలు చెల్లింపులు పూర్తవుతాయని మంత్రి పేర్కొన్నారు. తెనాలిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. రైతు సంక్షమమే పరమావధిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మార్గదర్శకత్వంలో కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వేగంగా, సమర్థంగా నిర్వహించి రాష్ట్ర చరిత్రలోనే ఒక కొత్త మైలురాయిని సాధించిందని తెలిపారు.

# కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

- రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు
- సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- మేడారం జాతర ఏర్పాట్లపై మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క



2లో

# 'వీబీ జీరామ్ జీ'తో ఉపాధి కూలీల ఆదాయం రెట్టింపు: బండి సంజయ్



కరీంనగర్: 'వీబీ జీరామ్ జీ' పథకంతో ఉపాధి కూలీల ఆదాయం రెట్టింపు అవుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. "ఈ పథకం ద్వారా ఏడాదికి 200 రోజుల ఉపాధి దొరుకుతుంది. పనుల విషయంలో కేంద్రం జోక్యం ఉండదు. ఈ పథకం కోసం గతంలో కంటే అదనంగా రూ.17 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. తెలంగాణలో ఈ పథకం అమలుకు అదనంగా రూ.340 కోట్లు ఇవ్వబోతున్నాం. రైతులకు న్యాయం చేసేలా దీన్ని తీసుకొచ్చాం. వ్యవసాయ సీజన్‌లో ఈ పథకం పనులు జరగవు. దీంతో కూలీలు అందుబాటులో ఉంటారు" అని తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ ప్రారంభం



2లో

# విజయవాడలో కారు బీభత్సం కేసు.. రౌడీషీటర్లు అరెస్ట్



2లో

విజయవాడ: మద్యం మత్తులో బబ్బూరి గ్రౌండ్స్ వద్ద కారును నిర్లక్ష్యంగా, అతివేగంగా నడిపి బీభత్సం సృష్టించిన ఘటనలో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.

# సంపాదకీయం

## సిద్ధ శివ కలహ కర్ణాటకం

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవికై కుమ్ములాటలు జరుగుతున్నాయి. తాను నిర్వహిస్తున్న ఆ ఉన్నత పదవిని నిలుపుకునేందుకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆకాంక్షస్తున్న ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్ మధ్య పెరిగిపోతున్న విభేదాల గురించి ఇటీవలి వారాలలో కర్ణాటకలోని వార్తాపత్రికలు అన్నీ పుంఖానుపుంఖాలుగా వార్తలు ప్రచురించాయి. 2023 మేలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు-- సిద్ధరామయ్య మొదటి రెండు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటారని, ఆ తరువాత డి.కె. శివకుమార్ ఆ పదవిలోకి వస్తారని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం చెప్పినట్టు ఉప ముఖ్యమంత్రి అనుయాయులు గట్టిగా గుర్తు చేస్తున్నారు. ఈ వాదనతో సిద్ధరామయ్య మద్దతుదారులు ఏకీభవించడం లేదు. రెండున్నర సంవత్సరాల గడువు ముగిసిపోయింది. అయినా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం మౌనంగా ఉండిపోగా బెంగళూరులో ఉదయం ఉపాహార, మధ్యాహ్న భోజన, రాత్రి విందు సమావేశాలు జోరుగా జరుగుతున్నాయి. శాసనసభ్యుల, కుల సంఘాల నాయకుల మద్దతును తమకు అనుకూలంగా కూడగట్టుకునేందుకు ప్రధాన నాయకులు ఇరువురూ ప్రయత్నిస్తున్నారు.

నాయకత్వ వివాదాన్ని దాటి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు మొత్తంగా ఎలా ఉందనే విషయాన్ని నిశితంగా పరిశీలించేందుకు ఈ కాలమ్‌ను ఉద్దేశించాను. గత శాసనసభ ఎన్నికల ముందు నెలల్లో కర్ణాటకలో పరిస్థితులు ఎలా ఉన్నాయో తొలుత గుర్తు చేసుకుందాం. అప్పట్లో మీడియాలో అజాన్, హిజాబ్, హలాల్, లవ్ జిహాద్ తదితర అంశాలపై వార్తలే ఎక్కువగా ఉండేవి. అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎప్పటిలాగానే ప్రజల్లో మతపరమైన విభేదాలను రెచ్చగొట్టడం ద్వారా అధికారాన్ని మళ్లీ కైవసం చేసుకునేందుకు ఆరాటపడింది.

తమ పాలన తీరుతెన్నులను ప్రజలు హర్షించడంలేదన్న వాస్తవాన్ని గుర్తించి, ముస్లింల పట్ల వ్యతిరేకతను రెచ్చగొట్టడం ద్వారా హిందువులలో మద్దతును కూడగట్టుకుని ఎన్నికలలో విజయం సాధించేందుకు ప్రయత్నించింది. కర్ణాటక అదృష్టం బాగుండి బీజేపీ వ్యూహం విఫలమయింది. కాంగ్రెస్ మంచి మెజారిటీతో విజయం సాధించింది. సిద్ధరామయ్య ముఖ్యమంత్రి అయ్యారు. మతతత్వ ఉద్రిక్తతలను గణనీయంగా తగ్గించడంలో ఆయన ప్రభుత్వం సఫలమయింది. కర్ణాటక జనాభాలో ముస్లింలు 13 శాతం మేరకు ఉన్నారు. క్రైస్తవులు కూడా చెప్పుకోదగిన సంఖ్యలో ఉన్నారు. ఈ రెండు మైనారిటీ మత వర్గాల వారు మే 2023 నుంచి, అంతకు ముందు నెలలు, సంవత్సరాలలో కంటే నిశ్చిత భద్రతాభావంతో మనుగడ సాగిస్తున్నారని నిస్సందేహంగా చెప్పవచ్చు.

కర్ణాటకలో కాంగ్రెస్‌ను అధికారానికి తీసుకువచ్చిన అంశాల్లో ముఖ్యమైనవి ఐదు హామీలు: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం; గృహిణులకు నగదు బదిలీలు; ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, అదనపు ఆహార ధాన్యాలు; విద్యావంతులు అయిన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి. సిద్ధరామయ్య ప్రభుత్వం ఈ హామీలను ఏ మేరకు నెరవేర్చింది? ఈ విషయమై సాధికారికమైన అధ్యయనాలు జరగలేదు. అయితే ఆ హామీ పథకాలు చెప్పుకోదగిన విధంగా విజయవంతమయ్యాయని, లక్షలాది కుటుంబాలకు సామాజిక భద్రత సమకూరిందని స్వతంత్ర పరిశీలకులు ఘంటాపథంగా సూచిస్తున్నారు.

మత సామరస్యం, లక్ష్యిత సంక్షమం అనేవి సిద్ధరామయ్య ప్రభుత్వ విజయాలు అనడంలో సందేహం లేదు. 31 నెలల కాంగ్రెస్ పాలన సాధించిన మరేవైనా విజయాల గురించి చెప్పడం అసాధ్యం కాకపోయినప్పటికీ, కష్టమే. పరిపాలనా పరమైన ఉదాసీనత, అసమర్థత ముఖ్యంగా రాష్ట్ర రాజధాని బెంగళూరులో కనిపిస్తున్నాయి. అధ్వానమైన రోడ్ల పరిస్థితులు, తరచూ ట్రాఫిక్‌జామ్‌లు నగరవాసులకు నరకాన్ని చవి చూపిస్తున్నాయి. భారత్‌లో ఐటీ విప్లవానికి మారుపేరుగా ఉన్న బెంగళూరు నగరంలో ప్రగతి స్తంభించిపోయిందని, మౌలిక సదుపాయాలు క్షణించిపోతున్నాయని జాతీయ, అంతర్జాతీయ మీడియాలో వ్యాసాలు అనేకం వెలువడ్డాయి. ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతుండడంతో బెంగళూరు ఇన్‌చార్జి మంత్రి కూడా అయిన ఉపముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ అంతర్జాతీయ విమానాశ్రయమున్న నగర ఉత్తరప్రాంతం, సాఫ్ట్‌వేర్, బయోటెక్ కంపెనీలు ఉన్న దక్షణ ప్రాంతం మధ్య ఒక సొరంగ మార్గాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు. దీనివల్ల ఇంజినీర్లు తదితర వృత్తి నిపుణులు, వైట్‌కాలర్ ఉద్యోగుల సులభ ప్రయాణాలకు సౌలభ్యమేర్పడడంతో పాటు నగర పౌరులకు ఇతోధిక మేలు జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి విశ్వసిస్తున్నారు. అయితే ప్రభుత్వ కార్యక్రమాలలో దేనినైనా 'తెల్ల ఏనుగు' (ప్రభుత్వానికి ఆర్థిక గుదిబండ, ప్రజలకు అల్ప ప్రయోజనమూ కలిగించేది) అని వర్ణించవలసింది ఏదైనా ఉంటే అది ఈ టన్నెల్ ప్రాజెక్టేనని చెప్పితీరాలి.

రవాణా రంగ అగ్రగామి భారతీయ నిపుణులు భారత్ ఉద్దండులు అయిన రవాణా నిపుణులు బెంగళూరులోని సుప్రసిద్ధ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ఉన్నారు. ఉపముఖ్యమంత్రి ప్రతిపాదించిన సొరంగమార్గం ప్రణాళిక వివేకవంతమైనది కాదని, అది ఆచరణయోగ్యం కాదని ఆ నిపుణులు స్పష్టం చేశారు. నగర భూగర్భం చాలా సంక్లిష్టమైనది కావడంతో పాటు ప్రతిపాదిత సొరంగ మార్గం ప్రైవేట్ వాహనాల యజమానులకే ఎక్కువ అనుకూలంగా ఉన్నందున ఆ టన్నెల్ ప్రాజెక్టును చేపట్టక పోవడమే మంచిదని వారు గట్టిగా చెప్పారు. నగర రవాణా సమస్యలకు సరైన పరిష్కారం సిటీ బస్సుల సంఖ్యను ఇతోధికంగా పెంచి ప్రస్తుతమున్న మెట్రో వ్యవస్థతో దానిని సమన్వయం చేయడమేనని ఐఐఎస్ నిపుణులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ప్రతిస్పందన ఏమిటి? ఆ నిపుణులతో చర్చించడం కాదు కదా. వారితో సమావేశమవడానికి సైతం ఉప ముఖ్యమంత్రి శివకుమార్ నిరాకరించారు. తాను ప్రతిపాదించిన ప్రాజెక్టును అమలుపరిచేందుకే ఆయన కృతనిశ్చయంతో ఉన్నారు. దానివల్ల ప్రభుత్వ ఖజానాపై చాలా భారం పడుతుందన్న వాస్తవాన్ని ఆయన పూర్తిగా ఉపేక్షస్తున్నారు!

శివకుమార్ రాజకీయాలలో ఆకాంక్ష తత్వం, తొందరపాటు స్పష్టంగా కనిపిస్తాయి. ఇదిలావుండగా ఆత్మ విశ్వాసంతో సదా ప్రశాంతంగా ఉండే రాజకీయవేత్త అయిన సిద్ధరామయ్య తన పదవిని నిలబెట్టుకునేందుకే అధిక ప్రాధాన్యమిస్తున్నట్టుగా కనిపిస్తున్నది. ప్రజాబలం మెండుగా ఉన్న నాయకుడు ఆయన. కర్ణాటక చరిత్రలో అత్యధిక కాలం అధికారంలో ఉన్న మొదటి ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య గణుతికెక్కారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మధ్య అధికార కుమ్ములాటలు పాలనా వ్యవహారాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి. పాలనాదక్షులు అయిన కేబినెట్ మంత్రులు పలువురు ఉన్నప్పటికీ ప్రధాన నాయకుల మధ్య వివాదాల మూలంగా వారూ తమ తమ మంత్రిత్వ శాఖల విధులపై దృష్టిని కేంద్రీకరించలేక పోతున్నారు.

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం అసమర్థత మూలంగా కర్ణాటకలో ఆ పార్టీ సమస్యలు మరింతగా మిక్కుటమవుతున్నాయి. కాంగ్రెస్‌లో అనేక అధికార కేంద్రాలు ఉండడమే ఇందుకు కారణం. కర్ణాటకకు చెందిన మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ అధ్యక్షుడు. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవీ వివాదం పరిష్కారంలో పార్టీ హైకమాండ్ వైఖరిని నిర్ణయాత్మకంగా ప్రభావితం చేయగల స్థానంలో ఆయన ఉన్నారు. అయితే ఆయన సోనియా, రాహుల్ పట్ల అమిత గౌరవ విధేయతలతో వ్యవహరించే నాయకుడు. దీనికి తోడు ప్రియాంకగాంధీ కూడా కర్ణాటక వ్యవహారాలలో ఆసక్తి చూపుతున్నట్టుగా కనిపిస్తోంది. ఈ కారణంగా ఏఐసీసీలో నాలుగు విభిన్న అధికార కేంద్రాలు ఉన్నాయి. సిద్ధరామయ్య, శివకుమార్‌ల మద్దతుదారులు ఆ నలుగురికీ తమ వాదనలు వినిపించవలసి ఉంటుంది. మరి రాష్ట్ర కాంగ్రెస్ సమస్యలు మరింతగా సంక్లిష్టమై పోవడంలో ఆశ్చర్యమేముంది?

స్థానిక దినపత్రికలలో వెలువడుతున్న వార్తలను పరిశీలిస్తే, కర్ణాటక ప్రస్తుత వర్తమాన అభ్యుదయానికి, భావి ప్రగతికి ఎంతో ముఖ్యమైన విషయాలకు తగు ప్రాధాన్యం లభించడమే లేదు. మీడియా శ్రద్ధాసక్తులు ఎంతకూ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మధ్య నడుస్తున్న పదవీ వివాదం మీదే ఉంటున్నాయి. ఆ మాటకు వస్తే ఈ ఇద్దరు ప్రధాన నాయకులు తమ అధికార పెనుగులాటపై మినహా మరే ప్రజాసంబంధిత విషయమై రవ్వంత శ్రద్ధ చూపడం లేదని కొన్నిసార్లు అనిపిస్తున్నది. కర్ణాటక పురోగతి విషయమై సిద్ధరామయ్యకు ఒకప్పుడు ప్రగతిశీల దార్శనికత ఉండేది. ఇప్పుడు ఆయన పాలనలో అటువంటిదేమీ కనిపించడం లేదు.

## సార్లంకపల్లె అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉండాలి:

మొదటి పేజీ తరువాయి

అమరావతి: కాకినాడ జిల్లా సార్లంకపల్లెలో జరిగిన అగ్నిప్రమాదంపై మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సంక్రాంతి పండుగ సమయంలో ఈ అగ్నిప్రమాదం విషాదాన్ని తెచ్చిందన్నారు. గ్రామంలో ఉన్న 38 తాటాకు ఇళ్లు కాలిపోయాయని.. బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు.

బాధిత కుటుంబాలకు అందిస్తున్న సాయాన్ని హోంమంత్రి అనిత, ఇతర అధికారులు ఆయనకు వివరించారు. తక్షణసాయంగా ఒక్కో కుటుంబానికి రూ.25వేల నగదు అందజేస్తున్నామని తెలిపారు. ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి కొత్త ఇల్లు మంజూరు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. అప్పటివరకు వారికి అవసరమైన వసతి, ఇతర సహాయం అందించాలన్నారు. ప్రమాదంలో కాలిపోయిన డాక్యుమెంట్లు, ఆధార్ కార్డులు ఇచ్చేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు అందే సాయంపై మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షంచాలని సూచించారు.

## ఇరాన్‌లో ఆందోళనలు: వందలు కాదు..

మొదటి పేజీ తరువాయి

ఈ సంఖ్య రెండు వేల వరకు ఉండొచ్చని ఇరాన్ అధికారులు సంకేతాలిచ్చారు. అక్కడ పెరుగుతోన్న హింస చాలా భయపెడుతోందని ఐరాస మానవ హక్కుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో ఇరాన్‌కు చెందిన వెబ్‌సైట్ మాత్రం ఇటీవల ఆందోళనల్లో పది వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సంచలన కథనంలో పేర్కొంది.

కనీవినీ ఎరుగని హింస..!

దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల్లో పౌరులతో పాటు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో ఇరాన్ అధికారులు వెల్లడించారు. ఈ మరణాల వెనక ఉగ్రవాదులు ఉన్నారని ఆరోపించారు. మరోవైపు ఇటీవల ఘర్షణల్లో 12 వేల మంది చనిపోయినట్లు 'ఇరాన్ ఇంటర్నేషనల్' కథనం పేర్కొంది. భద్రతా సంస్థలు, అధ్యక్ష కార్యాలయం, ప్రత్యక్ష సాక్షలు, వైద్యాధికారులు.. తదితర వర్గాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ అంచనా వేసినట్లు తెలిపింది. జనవరి 8, 9 తేదీల్లోనే ఈ మరణాలు చోటుచేసుకున్నాయని, ఓ ప్రణాళిక ప్రకారమే ఈ హింసాత్మక ఘటనలు జరిగాయని వెల్లడించింది. ఆధునిక ఇరాన్ చరిత్రలో ఈ తరహా హింస ఎన్నడూ చోటుచేసుకోలేదని పేర్కొంది.

మరణశిక్ష భయం..?

దేశవ్యాప్తంగా 31 ప్రావిన్సుల్లో 600లకుపైగా ప్రదేశాల్లో నిరసనలు కొనసాగినట్లు అమెరికా కేంద్రంగా నడిచే మానవ హక్కుల కార్యకర్తల వార్తా సంస్థ పేర్కొంది. వందలాది మంది మృతి చెందగా, 10వేలకు పైగా నిరసనకారులను అక్కడి పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపింది. అయితే, ఈ భయంకరమైన హింసాత్మక ఘటనలు ఇలాగే కొనసాగితే చాలా కష్టమని.. ఇరాన్ పౌరుల న్యాయమైన డిమాండ్లను తప్పక వినాల్సిందేనని ఐరాస మానవ హక్కుల హైకమిషనర్ పేర్కొంది. మరణాలు వందల సంఖ్యలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని ఆ సంస్థ అధికార ప్రతినిధి జెరెమీ లారెన్స్ పేర్కొన్నారు. అంతేకాదు.. అరెస్టైన వారిలో అనేక మందికి మరణశిక్ష పడవచ్చనే ఆందోళన వ్యక్తం చేశారు.

## విజయవాడలో కారు బీభత్సం కేసు.. రౌడీషీటర్లు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

సీసీ కెమెరాల ఆధారంగా నిందితులు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. కరుడుగట్టిన పాత నేరస్థులు, రౌడీ షీటర్లు.. కొండా యోహోవా అలియాస్ పెద్ద చిచ్చా, కొండా రమేష్ అలియాస్ చిన్న చిచ్చా, వీర్ల భార్గవ్‌లను అదుపులోకి తీసుకున్నామని నగర ఏడీసీపీ రామకృష్ణ తెలిపారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్టు చెప్పారు.

పెద్ద చిచ్చాపై 18 కేసులు, చిన్న చిచ్చాపై 42 కేసులు ఉన్నాయన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రిపేరు నిమిత్తం షెడ్డుకు వచ్చిన కారును వీరు.. జల్సాలకు వాడారన్నారు. రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా ఉంటుందని ఏడీసీపీ తెలిపారు. ఆదివారం సాయంత్రం రౌడీషీటర్ల ర్యాష్ డ్రైవింగ్ కారణంగా పఠాన్ రిహాన్‌ఖాన్(10), మీడియా విలేకరి నాగేంద్ర, మరో ఇద్దరు గాయపడిన విషయం తెలిసిందే.

## ఆ రెండు కేసుల విచారణకు.. సజ్జనార్ నేతృత్వంలో సిట్

మొదటి పేజీ తరువాయి

ఐఏఎస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు రెండు తెలుగు న్యూస్ ఛానల్లతో పాటు ఏడు యూట్యూబ్ ఛానల్లపై బీఎన్ఎస్ 75, 78, 79, 351(1), 351(2) సెక్షన్ల కింద కేసులు పెట్టారు. ఈ రెండు కేసుల వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేయనుంది. సిట్‌లో సభ్యులుగా నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత, చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకటలక్ష్మ, సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, విజిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్, సీసీఎస్ ఏసీపీ గురు రాఘవేంద్ర, సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి, సైబర్‌సెల్ ఎస్సై హరీశ్ ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సంక్రాంతి పండగ సందర్భంగా పర్యాటక, సాంస్కృతిక శాఖల ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన 7వ అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. ఇవాళ్టి నుంచి ఈనెల 15 వరకు నిర్వహించే ఫెస్టివల్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. స్వీట్ ఫెస్టివల్‌లో భాగంగా జాతీయ, అంతర్జాతీయ మిఠాయిలు, తెలంగాణ పిండి వంటలతో కూడిన 60 స్టాళ్లు అందుబాటులో ఉన్నాయి. 120 హ్యాండ్లూమ్, హ్యాండీ క్రాఫ్ట్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లైయర్స్, 15 రాష్ట్రాల నుంచి 55 దేశవాళీ కైట్ క్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు. ఫెస్టివల్‌లో వీక్షకులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారు. ఈనెల 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ జరగనుంది.

## 18న మేడారం తరలి వస్తున్న ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

సమ్మక్క సారలమ్మ మహా మేడారం జాతరను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే అన్ని చర్యలు పూర్తి చేశామని మంత్రి సీతక్క వివరించారు. మేడారం జాతర అధికారిక వెబ్‌సైట్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. అలాగే.. మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్ యాప్‌నూ విడుదల చేశారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆమె వివరించారు.

## ప్రతి కుక్క కాటుకు..

మొదటి పేజీ తరువాయి

కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. "ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా? వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలి" అని న్యాయస్థానం స్పష్టం చేసింది.

పాతికేళ్లు పూర్తయ్యాయా.. మీ శిక్షకాలాన్ని ఎలా లెక్కిస్తున్నారు?

ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. "మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం" అని ధర్మాసనం వెల్లడించింది.

దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

## నారావారి పల్లెలో సంక్రాంతి సంబరాలు

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో నారా దేవాన్ష్ పలు పోటీల్లో పాల్గొని ఆకట్టుకున్నారు.పరదాల సంస్కృతికి పూర్తిగా భిన్నంగా, సొంతూరు నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. క్రీడా పోటీల అనంతరం ఇంటికి వెళ్లే మార్గమంతా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ముఖ్యమంత్రి స్వయంగా తమ అర్జీలు స్వీకరించడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చుట్టు పక్కల జిల్లాల నుంచి ప్రత్యేకంగా తరలివచ్చిన ప్రజలు కూడా చంద్రబాబుకు అర్జీలు అందజేశారు. సమస్యలు విన్న సీఎం చంద్రబాబు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ, ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించడం వంటి చర్యలు చంద్రబాబు ప్రజాపాలనకు నిదర్శనంగా నిలిచాయి. నారావారిపల్లెలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానికంగా విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను భువనేశ్వరి, బ్రాహ్మణి పరిశీలించారు. సంబరాల్లో భాగంగా ఏర్పాటుచేసిన వివిధ క్రీడా పోటీల్లో దేవాంశ్ పాల్గొన్నాడు. ఆయా పోటీలను సీఎం, కుటుంబసభ్యులు తిలకించారు. అనంతరం విజేతలకు చంద్రబాబు, భువనేశ్వరి బహుమతులు అందజేశారు. అంతకుముందు ప్రజల నుంచి వినతిపత్రాలను సీఎం స్వీకరించారు.

## కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

మొదటి పేజీ తరువాయి

ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై డా. బీ.ఆర్ అంబేడ్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు,అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క?సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు,సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్శులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. ఈసారి జాతరకు దాదాపు మూడు కోట్ల మంది హాజరవుతారని అంచనా వేసినట్లు తెలిపారు. తదితర ప్రారంభానికి ముందే దాదాపు 30 శాతం భక్తులు సందర్శిస్తారని అన్నారు. జాతర సమయంలో 60 శాతం నుండి 65 శాతం వరకు, జాతర అనంతరం 5 శాతం భక్తులు మేడారం సందర్శిస్తారని వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణరావులు ఆవిష్కరించారు.

## కూకట్పల్లిలో ఘనంగా ముగ్గుల పోటీలు...

**– పోటీలను ప్రారంభించిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి డివిజన్లో పార్టీ నాయకుడు వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. కూకట్పల్లి లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా మహిళలు ముగ్గుల పోటీలు నిర్వహించడం ముదావహం అన్నారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు మొదటి ద్వితీయ తృతీయ బహుమతులను రమేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రమేష్ ముదిరాజ్, కే అశోక్ ముదిరాజ్, హమీద్ భాయ్, కసాయి రాజు, కుమార్ , మధు, జ్యోతి,రజని, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## శంకర్పల్లి మున్సిపల్ సింగపూర్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ





**తెలుగు వెలుగు జనవరి 13**
ఈ రోజు సింగపూర్ లో 1,9,10,మున్సిపల్ వార్డ్ లలో కాంగ్రెస్ జెండా కార్యక్రమం మరియు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించడం జరిగింది.ముఖ్య అతిథులు గా టీపీసీసీ అధికార ప్రతినిధి ఉదయ్ మోహన్ రెడ్డి మున్సిపల్ అధ్యక్షులు ప్రకాష్ గుప్తా మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి , మండల కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మార్కెట్ డైరెక్టర్ ఏనుగు రవీందర్ రెడ్డి ూఎఏ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులుఎర్రోళ్ల రాంచందర్,రుద్రారం శ్రీధర్,మల్లేష్,ఆనంద్,చాకలి ప్రశాంత్,జైపాల్ రెడ్డి,భిక్షపతి,శ్రీనివాస్ ముదిరాజ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణి

**తెలుగు వెలుగు, హైదరాబాద్, జనవరి 13:**
సమాజ సేవకురాలు, భద్రకాళి సమేత వీరభద్రస్వామి సేవా సమితి వ్యవస్థాపకురాలు కాసుల అనసూయ రెండవ వర్ధంతి సందర్భంగా కాసుల అనసూయ, వెంకటేశం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులు మంగళవారం పుస్తకాలు, నోట్బుక్స్, స్టేషనరీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది కాసుల వినోద్ అధ్యక్షత వహించారు. ప్రముఖ అధ్యాత్మిక వేత్త కాకునూరి సూర్యనారాయణ మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఉదయమే మేల్కొని



వ్యాయామం, చదువుతో పాటు ధ్యానం చేయాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సమయాన్ని కేటాయించి వారిని మంచి మార్గలో పయనించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో సమాజ సేవకులు ధర్మేందర్, ప్రసాద్, వరలక్ష్మి, రాజశేఖర్, గణేష్ నాయక్, ఉదయ్ కుమార్, భాస్కర్ రెడ్డి, శ్యామ్లను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సింపోజియంలో గెలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. వర్షిక, వర్ణిక, విశాల్, వరుణ్, అనన్య, మిథున్, శృతిక లు బహుమతులు పొందారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సూర్యప్రకాష్, ట్రస్ట్ చైర్మన్ కాసుల మల్లికార్జున్, నర్రా విజయభారతి, శ్వేత, ప్రవంతి, స్వాతి, లక్ష్మీ, వందన, సంజన, శారద, అండాలు, రాణి, చందు, సతీష్, రమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## స్కూల్ గేమ్స్లో జోషితా మెరుపులు





**తెలుగు వెలుగు,హైదరాబాద్, జనవరి 13:**
రాంచీలో జరిగిన 69వ జాతీయ పాఠశాల క్రీడలు (అండర్-17)లో హైదరాబాద్కు చెందిన జోషితా వీరవల్లి కాంపౌండ్ ఆర్చరీ ఒలింపిక్ రౌండ్లో స్వర్ణం, క్వాలిఫికేషన్ రౌండ్లో రజతం సాధించింది. సీబీఎస్ఈ జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన మహర్షి విద్యా మందిర్ (కొండాపూర్) పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఈ 15 ఏళ్ల విద్యార్థిని, ఒలింపిక్ రౌండ్ (ఎలిమినేషన్) విభాగంలో 150 పాయింట్లకు గాను 142 పాయింట్లు సాధించి, ఉత్తరప్రదేశ్కు చెందిన నిష్ఠ గుప్తా (141) మరియు గుజరాత్కు చెందిన చేతనా శంకర (139) కంటే ముందు నిలిచింది. వ్యక్తిగత క్వాలిఫికేషన్ రౌండ్లో జోషితా 691 పాయింట్లు సాధించి, నిష్ఠ (692) కంటే వెనుకబడి, చేతన (683) కంటే ముందు నిలిచింది. జోషితా కొంపల్లిలోని అరుణ్ ఆర్చరీ అకాడమీలో అంతర్జాతీయ ఆర్చర్ మరియు రిఫరీ అరుణ్ కుమార్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతోంది.

## మూసాపేటలో ఘనంగా పతంగుల పండుగ కార్యక్రమం...

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కార్పొరేటర్ మహేందర్...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ డివిజన్ బిజెపి నాయకులు భూమండల జీవన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మూసాపేట్ చిత్తరమ్మ ఆలయం వద్ద పతంగుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవన్ ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని పిల్లలకు పతంగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. పతంగుల



పండుగ ద్వారా పిల్లల్లో ఆనందం, ఉత్సాహం వెల్లివిరుస్తుందనీ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సోదరభావం, ఐక్యతను మరింత బలపరుస్తాయని తెలిపారు.
పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా పెరిగి దేశానికి,



సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా ఇన్చార్జి మాధవరం కాంతారావు,మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, బాలాజీ నగర్ మూసాపేట్ డివిజన్ బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సకల సంతోషాల పండగే సంక్రాంతి

**– అనిల్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి**
విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టను తెలియజేస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా శ్రీ చైతన్య కళాశాల ఆవరణంలో సత్యనారాయణ సేవ సమితి సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్ ఎస్ యు ఐ నిర్వహించిన ముగ్గుల పోటీలో కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులపై చదువు ఒత్తిడి లేకుండా క్రీడాలవైపు కూడా ప్రోత్సహించాలని సూచించారు. సమాజంలో విద్యా ఒక్కటే మన వ్యక్తిత్వాన్ని నిలబెడుతుందని తెలిపారు. మన సాంప్రదాయాలను పాటిస్తూ సమాజంలో పెద్దల పట్ల



నడుచుకోవాలని, ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచిస్తున్నట్లు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రులకు మంచి పేరు తేవడం వాళ్ల మన తెలంగాణ కీర్తిని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు చంద్ర మౌళి, సహకరించిన శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందన బహుమతితో పాటు మొదటి ఐదు ఉత్తమ



ముగ్గులకు ఆర్థిక పారితోషకం అందజేశారు అనిల్ కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు సాహితి, మహేష్, పూర్వ 106 డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ సామెల్ కార్తీక్, విద్యార్థి నాయకులు లవన్, వినయ్,ఇమ్రాన్,జగదీష్, దిలీప్,ఆజాం, అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులను చూసి ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో పార్టీలో చేరిన శంకర్పల్లి కిరణ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ చంద్రశేఖర్

**తెలుగు వెలుగు జనవరి 13**
ఈరోజు మంగళవారం నాడు చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య" సమక్షంలో శంకర్ పల్లి పట్టణ వాసి శంకరపల్లి కిరాణం షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు "గుండ చంద్రశేఖరు మాట్లాడుతూ పార్టీలో చేరినందుకు ఎంతో సంతోషంగా ఆనందంగా ఉందని పార్టీ నాయకులతో ఈరోజు ఎంతో సంతోషంగా ఉందని చెప్పడం జరిగింది
శంకర్పల్లి మున్సిపల్ అభివృద్ధిని చూసి మాజీ చైర్ పర్సన్ శాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ శంకరపల్లికి చేసిన సిసి రోడ్లు గాని డ్రైనేజీ గాని ఎమ్మెల్యే కాల యాదయ్య సాయంతో ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఘనత సాత ప్రవీణ్ కుమార్ కి తగ్గుతుందని గుండచంద్రశేఖర్ అన్నారు



ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ... శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ప్రకాష్ గుప్తా మార్కెట్



చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి వైస్ చైర్మన్ కాసెట్టి చంద్రమోహన్ మాజీకౌన్సిలర్ చంద్రమౌళి వెంకట్ రెడ్డి గోపాల్ మార్కెట్ డైరెక్టర్ సర్ తాజ్ ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను మున్సిపల్ సిబ్బందికి అందజేసిన రామకృష్ణ వీధి కాలనీవాసులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి మున్సిపల్ డిసి కమిషనర్ చాముండేశ్వరి ఆదేశం ప్రకారం రామకృష్ణ వీధిలో పాడైపోయిన ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్ వస్తువులు ఫ్రీగా తీసుకెళ్లడానికి డీసీఎం వ్యాను అధికారులు పంపించారు. ఈ కార్యక్రమాన్ని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలో ఇంటిలో పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులు మున్సిపల్ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కుమార్ రమేష్ రవీందర్ నాయక్ స్వాతి వెంకటమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా




కాలనీవాసులు శ్రీధర్ రావు, సూర్యనారాయణ, సునీత, సునీల్ పటేల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ డీసీఎంకు పాత వస్తువులు అందజేశారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కాలనీలో ఎవరి ఇంటిలోనైనా పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులు ఉంటే మున్సిపల్ సిబ్బందికి అందజేయవలసిందిగా అధ్యక్ష కార్యదర్శి కోరారు. అధ్యక్షులు కార్యదర్శి ముఖ్యంగా కాలనీలో ఏదైనా సమస్య ఉన్న ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించి సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడూ ఎల్లవేళలా ప్రజలకు కాలనీవాసులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రజా రంజిక పాలనే లక్ష్యం: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు-వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి సత్తి వెంకటరెడ్డి అనపర్తి/పెదపూడి):**
ప్రజా రంజక పాలనే లక్ష్యంగా ఏడాదిన్నర కూటమి ప్రభుత్వ పాలనలో అనపర్తి నియోజకవర్గం లో కోట్లాది రూపాయలతో సంక్షేమ, అభివృద్ధి పథకాలను చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం పెదపూడి మండలం కాండ్రేగుల లో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.అనంతరం రూ.9 లక్షల వ్యయంతో కాండ్రేగుల జడ్పీ హైస్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయవరంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

తెలుగు వారి అతిపెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని రాయవరం గ్రామ పాఠశాల ఆవరణలో సర్పంచ్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు అత్యంత వేడుకగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో కేవలం పాఠశాల విద్యార్థినులే కాకుండా, గ్రామ మహిళలు కూడా అత్యంత ఉత్సాహంతో పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు.పోటీలను ప్రారంభించిన అనంతరం సర్పంచ్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.పల్లె సంస్కృతికి, ఆడపడుచుల సృజనాత్మకతకు సంక్రాంతి ముగ్గులు ప్రతీకలు. మన గ్రామంలోని విద్యార్థులలో మరియు మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, మన ఆచారాలను కాపాడుకోవడానికి ఇలాంటి పోటీలు ఎంతో అవసరం. మహిళలు విద్యార్థినులు పోటీపడి వేసిన రంగవల్లులు రాయవరం గ్రామానికి కొత్త కళను తెచ్చాయి" అని హర్షం వ్యక్తం చేశారు పోటీల విజేతలు: తీవ్రమైన పోటీ మధ్య న్యాయనిర్ణేతలు విజేతలను ఈ క్రింది విధంగా ప్రకటించారు ప్రథమ బహుమతి: భీనమైన అనూష ద్వితీయ బహుమతి: రాగం లాస్య తృతీయ బహుమతి: చిర్ల హారిక ఈ ఏడాది విద్యార్థినులతో పాటు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీని రసవత్తరంగా మార్చారు విజేతలకు సర్పంచ్ రమేష్ గౌడ్ చేతుల మీదుగా బహుమతి పురస్కారాలు అందజేశారు.ఖరంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు సంక్రాంతి పాటలతో పాఠశాల ప్రాంగణం ఒక పండుగ లోకాన్ని తలపించింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్,మాజీ సర్పంచ్ గణేష్ పావని కనకరాజు వార్డు మెంబెర్స్ కుమ్మరి నర్సింలు మంజులు ఎడబట్ల రాజు బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు మహిళలలు , అధిక సంఖ్యలో గ్రామస్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించారు.

# కరీంనగర్ నగర పాలక సంస్థపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం.

- బీఆర్ఎస్, బిజెపిని చిత్తుచిత్తుగా ఓడిస్తాశీ.
- కాంగ్రెస్ విజయానికి నాయకులమంతా సమిష్టిగా కృషి చేస్తాం.
- ప్రత్యేక మ్యానిఫెస్టోతో
- కరీంనగర్ రూపు రేఖల్ని మార్చేస్తాం.
- అన్ని రంగాల్లో కరీంనగర్ ను
- అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తా.
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు..





**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 13**

కరీంనగర్ కాంగ్రెస్ నాయకులమంతా సమిష్టిగా కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నూతన ఇంచార్జ్ వెలిచాల రాజేందర్రావు స్పష్టం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి నగరపాలక సంస్థ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసి తీరుతామని శపథం చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్పష్టం చేశానని తెలిపారు.

అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులై మొట్టమొదటిసారిగా మంగళవారం కరీంనగర్ వచ్చిన వెలిచాల రాజేందర్ రావు డిసిసి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ,అర్బన్ డిసిసి అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్ ,కోడూరు సత్యనారాయణ గౌడ్, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతా సమిష్టిగా రాబోయే మున్సిపల్ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పాటుపడతామని పేర్కొన్నారు. మా మధ్య ఎలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం లక్ష్యంగా తాను కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు అధిష్టానం పెద్దలు అందించిన ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. రాబోయే నగరపాలక సంస్థ ఎన్నికల్లో అన్ని రకాలుగా ఆర్థికంగా సామాజికంగా ప్రజల్లో పలుకుబడి ఉన్న నేతలకు టికెట్లు దక్కుతాయని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. నాయకుల మంతా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శాయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు. తను నగర అభివృద్ధి కోసం ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించానని పేర్కొన్నారు. మేనిఫెస్టోను ఒక భగవద్గీత లాగా భావిస్తూ కరీంనగర్ నగరాన్ని అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతామని రాజేందర్ రావు స్పష్టం చేశారు. కరీంనగర్ ను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది రాష్ట్రంలోనే పర్యటక ప్రాంతంగా తయారు చేస్తామని తెలిపారు. కరీంనగర్ రూపురేఖలను సమూలంగా మార్చేందుకు ప్రత్యేక ప్రణాళికతో మేనిఫెస్టోతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. కరీంనగర్లో బీఆర్ఎస్ బిజెపి ఆటలు ఇక సాగనివ్వమని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బిజెపి నేతలు చీకటి ఒప్పందాలు చేసుకుంటూ ఒకరి గెలుపు కోసం మరొకరు సహాయపడుతున్నారని ఆరోపించారు. వారి ఆగడాలను ప్రజలు గమనించారని వాటికి స్వస్తి పలికే రోజు అసన్నమైందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని రాజేందర్రావు పేర్కొన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అర్బన్ డిసిసి అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావుకు అభినందనలు తెలిపారు. రాజేందర్ రావ్ తో కలిసి కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని కలిసికట్టుగా కాంగ్రెస్ విజయానికి పాటుపడతామని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పటిష్టతకు అందరం కలిసిమెలిసి పని చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ బీసీ మైనార్టీ సెల్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు ,మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా వెలిచాల రాజేందర్ రావు కు జననీరాజనం.

అట్టహాసంగా స్వాగతం ఘనంగా సన్మానాలు వెల్లువెత్తిన అభిమానం.

వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు.

అలుగునూర్ చౌరస్తా నుంచి గీత భవన్ చౌరస్తా వరకు రాజేందర్ రావ్ భారీ ర్యాలీ.

మహిళల మంగళ హారతులు.బోనాలు డప్పు చప్పుళ్ళు, ఒగ్గుడోలు కళాకారుల నృత్యాలతో ఆత్మీయ స్వాగతం.

కరీంనగర్ చరిత్రలోనే కనివిని ఎరగని రీతిలో గ్రాండ్ వెల్కమ్.

మహిళల మంగళ హారతులు, బోనాలు ,డప్పు చప్పుళ్ళు, ఒగ్గుడోలు, కళాకారుల నృత్య ప్రదర్శనలు టపాసుల మోత మార్మోగిన కార్యకర్తల నినాదాల మధ్య కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావుకు కరీంనగర్ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో అపూర్వ స్వాగతం లభించింది. వేలాదిమంది కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మైనార్టీ సోదరులు,కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు,ఎస్సీ ఎస్టీ బీసీ వివిధ కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు యువత మహిళలు వేలాదిగా తరలివచ్చి తమ అభిమాన నేతకు ఆత్మీయ స్వాగతం పలికారు. అడుగు అడుగునా జనం నీరాజనం పట్టారు. మొట్టమొదట అల్గునూరు చౌరస్తాలో వెలిచాల రాజేందర్రావుకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత రాజేందర్ రావ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకులు అభిమానులు రాజేందర్ రావు కు జెసిబి ద్వారా గజమాలవేసి సత్కరించారు. ఆ తర్వాత కోతి రాంపూర్ లో స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇక్కడ మహాత్మా గాంధీ విగ్రహానికి రాజేందర్రావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత కమాన్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికి ఘనంగా శాలువాలతో సత్కరించారు. గజమాల వేసి సన్మానించారు. కమాన్ చౌరస్తాలో బ్రహ్మంగారి ఆలయంలో రాజేందర్రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖడ్గాన్ని బహుకరించారు. అనంతరం సిక్కువాడి చౌరస్తాలో రాజేంద్ర రావుకు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఖడ్గాన్ని బహుకరించారు. అనంతరం బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. పెద్ద గజమాలతో సత్కరించారు. అనంతరం ర్యాలీగా గీతా భవన్ చౌరస్తా వద్దకు చేరుకున్న రాజేందర్రావుకు కాంగ్రెస్ నాయకులు వివిధ సంఘాల నాయకులు స్వాగతం పలికి సత్కరించారు. సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి రాజేందర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు వివిధ సంఘాల నాయకులు పెద్ద గజమాల వేసి సన్మానించారు..

కరీంనగర్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో వెలిచాల రాజేందర్ రావు కు ప్రజలు ఆత్మీయ స్వాగతం పలకడం విశేషం.

## తెలంగాణ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా సిరిసేడు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్

- రోడ్డు భద్రతపై అవగాహనతో పాటు క్రీడల ద్వారా యువతలో చైతన్యం
- హుజురాబాద్ ఏసీపీ మాధవి పాల్గొని సందేశం





**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట జనవరి 13**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా సిరిసేడు గ్రామంలో ఇల్లందకుంట పోలీసుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించారు. గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ క్రీడా కార్యక్రమాన్ని నిర్వహించామని పోలీసులు తెలిపారు. క్రీడల మాధ్యమంగా ఆరోగ్యం, క్రమశిక్షణ, బాధ్యత భావన పెంపొందించడమే కాకుండా రోడ్డు భద్రత సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు.

**అధికారులు, ప్రజాప్రతినిధుల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట రూరల్ సీఐ కే. లక్ష్మి నారాయణ, ఇల్లందకుంట ఎస్సై ఎం. క్రాంతి కుమార్, సిరిసేడు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పలువురు గ్రామ నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన అధికారులు క్రీడాకారులను అభినందించి, గ్రామంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు.

రోడ్డు భద్రతపై ఏసీపీ మాధవి అవగాహన

ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతీ ఏడాది అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఇది అత్యంత ఆందోళనకరమైన విషయం అని అన్నారు. ఈ ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు.

ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ఉపయోగించాల్సిందేనని ఆమె సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం, వేగ పరిమితులను పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి అంశాలపై ఆమె విస్తృతంగా అవగాహన కల్పించారు.

**క్రీడలతో ఆరోగ్యం -- క్రమశిక్షణ**

క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, ఐక్యతను పెంచుతాయని ఏసీపీ మాధవి తెలిపారు. యువత ఖాళీ సమయాన్ని మైదానాల్లో క్రీడలు ఆడటానికి వినియోగిస్తే చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని, సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని ఆమె అన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు బాధ్యతాయుత పౌరులుగా ఎదగవచ్చని పేర్కొన్నారు.

పోలీస్--ప్రజల సమన్వయానికి మంచి ఉదాహరణ

ఈ క్రికెట్ టోర్నమెంట్ పోలీస్ శాఖ--ప్రజల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా అవగాహనతో పాటు వినోదం కూడా లభించిందని వారు తెలిపారు.

రోడ్డు భద్రతపై బాధ్యత తీసుకోవాలి

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారుతుందని అధికారులు హెచ్చరించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎస్పీ దంపతులు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి వారిని మంగళవారం కుటుంబ సమేతంగా రాజస్థాన్ రాష్ట్రంలోని సికర్ జిల్లా ఎస్పీ నునావత్ ప్రవీణ్ నాయక్ కోడె మొక్కులు చెల్లించి దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఎస్పీ దంపతులను ఆశీర్వదించి లడ్డు ప్రసాదం అందజేశారు.

## బద్ది పోచమ్మ తల్లికి భక్తుల మొక్కులు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ బద్ది పోచమ్మ తల్లిని మంగళవారం భక్తులు నెత్తిన బోనంతో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండే భక్తులు శ్రీ బద్ది పోచమ్మ తల్లి దర్శనానికి బారులు తీరారు. భక్తుల రాకతో ఆలయ క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి భక్తులకు దాదాపు రెండు గంటల సమయం పట్టింది. నెత్తిన బోనంతో అమ్మవారికి నైవేద్యం, కల్లు సాక, బెల్లంసాక సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ సూపరిండెంట్ గుట్ట రాజు ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పరిశీలించి ఇబ్బందులు లేకుండా చూశారు. భక్తులకు క్యూలైన్లో మంచినీటి సౌకర్యాన్ని కల్పించినట్లు గుట్ట రాజు తెలిపారు.

## కిష్టంపేటగ్రామంలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ప్రణవ్..







**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక జనవరి 13**

- ప్రజలకు సౌకర్యం అందించడం మా కర్తవ్యం.
- గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం.
- ఎన్నికల ముందు మాట ఇచ్చాం,ఇప్పుడు నెరవేర్చాం..
- పాలకవర్గాన్ని అభినందించి పార్టీ ఇంచార్జి ప్రణవ్.
- నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు.

ఎన్నికల్లో హామీలు ఇవ్వడం వాటిని నేరవేర్చడం ప్రజా ప్రతినిధి బాధ్యత అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు వీణవంక మండల పరిధిలోని కిష్టంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్ ను స్థానిక కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులతో,పాలకవర్గంతో ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇక్కడికి వచ్చి ఇచ్చిన మాట ప్రకారం నెలతిరగక ముందే నిలబెట్టుకున్న పాలకవర్గాన్ని అభినందిస్తున్నానని,ఇదే స్పీడ్ ను రానున్న రోజుల్లో కొనసాగించాలని కోరారు.పని చేసే వ్యక్తులను ప్రోత్సహిస్తాని తెలిపారు.ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామ సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ స్పీడును బీఆర్ఎస్,బీజేపీ ఆపలేకపోయాయి..ప్రణవ్.**

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని 2 ఎంపీలు,కేంద్రమంత్రి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఏకం అయిన కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆపలేకపోయారనీ,ఇదే స్పీడ్ ను రానున్న జమ్మికుంట,హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగవేయబోతున్నామని కార్యకర్తలందరూ సమష్టిగా పని చేయాలని సూచించారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన ప్రభుత్వ విప్ ఆది



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి అంశాలపై ఉప ముఖ్యమంత్రితో చర్చించారు. నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండలం కాచారం గ్రామంలో 133 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే కథలాపూర్ మండల కేంద్రంలో 220 కేవీ నూతన సబ్‌స్టేషన్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఇటీవల రుద్రంగి మండల కేంద్రంలో నూతన 133 కేవీ సబ్‌స్టేషన్‌కు నిధులు మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్‌కు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ పూర్తయ్యిందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలో ఇప్పటివరకు మంజూరు చేసిన అన్ని సబ్‌స్టేషన్ల పనులు వేగంగా జరుగుతున్నాయని విప్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

# వీరభద్ర స్వామి జాతర ఉత్సవాలకు భక్తులు భారీగా పాల్గొని స్వామివారిని దర్శించండి

» రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 13**

శ్రీ భద్రకాళి సమేత కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో జరుగుతున్న జాతర ఉత్సవాల్లో ( బ్రహ్మోత్సవాలు) భక్తులు భారీగా పాల్గొని స్వామి వారిని దర్శించుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేడోక ప్రకటనలో తెలిపారు. కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 9వ తేదీన ప్రారంభం అయ్యాయని తెలిపారు. పదో తేదీన స్వామివారి కళ్యాణోత్సవం జరిగిందన్నారు. బ్రహ్మోత్సవాలలో స్వామి వారి కల్యాణోత్సవం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారని, ఈ నెల 9 నుండి 18 వ తేదీ వరకు జరిగే కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు సుమారు నాలుగు నుండి ఐదు లక్షల వరకు భక్తులు హాజరవుతారనే అంచనా ఉందన్నారు. ఆలయంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారిని భక్తులు దర్శించుకునేందుకు క్యూలైన్లను ఏర్పాటు చేశారని. ప్రత్యేక, ధర్మ, వీఐపీ, అభిషేకం దర్శనాలకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి చేశారని, భక్తుల కోసం చలువ పందిళ్లను సిద్ధం చేయడంతో పాటు భక్తులకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని. తీర్థ స్నానాలు ఆచరించేందుకు నీటి సదుపాయాన్ని ఏర్పాటు, ఆలయంతో పాటు ప్రాంగణం చుట్టూ విద్యుత్ దీపాలతో అలంకరణ, ఆలయ కూడలి వద్ద 20 లక్షల రూపాయలతో నిర్మించిన త్రిశూలం ను ఈనెల 10వ తేదీన ప్రారంభించడాం జరిగినదన్నారు. ఆలయానికి వెళ్లే మార్గంలో నిర్మించిన త్రిశూలం భక్తులను ఆకట్టుకుంటుందని, ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఉండేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశామని, 350 మంది పోలీసులు కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తారని, ఆలయం వద్ద పరిసరాల ఎప్పటికప్పుడు పరిశుభ్రతకు దాదాపుగా 150 మంది పారిశుద్ధ్య కార్మికులు, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అక్కడే వైద్య సేవలను అందించే విధంగా చర్యలు చేపట్టారు. షిఫ్టుల వారిగా వైద్యులు సిబ్బంది ఆలయానికి దర్శన నిమిత్తం వచ్చే భక్తులకు వైద్య సేవలను అందిస్తారని, ఆలయంతో పాటు ప్రాంగణం, చుట్టుపక్కల దాదాపుగా 30 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ, ఆలయంలో భక్తుల కోసం కోడెలు అందుబాటులో ఉండగా భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అదనంగా వేములవాడ నుండి ప్రత్యేకంగా 8 కోడెలను తెప్పించడం జరిగిందన్నారు. భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బందులు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేశారని, కాగా భక్తులు అధిక సంఖ్యలో శ్రీ భద్రకాళి సమేత స్వామి వారిని దర్శించుకోవాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ భక్తులకు విజ్ఞప్తి చేశారు.

ఆలయ విశిష్టతలు శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒకటిగా విలసిల్లుచున్నది. ఈ దేవాలయం హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామములో కలదు. ఇది పురాతన చారిత్రాత్మక శైవ క్షేత్రం. ఈ ఆలయం శిల్పకళా వైభవంతో విశాల ఆలయ ప్రాంగణంలో ప్రాకారమండపంతో రాజగోపురాలతో అలరారుతూ ఈశాన్య భాగంలో పుష్కరిణి చూపరులకు విశేషంగా ఆకర్షిస్తూ, కొండ పైభాగంలో విశేషంగా సప్తకోనేరులతో యుక్తంగా ఉండి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్గి అధునాతన వసతులచే విలసిల్లుచున్నది. కాకతీయ రుద్రేశ్వరుల కాలం నాటిదనియు క్రీ?శ? 1600 ప్రాంతమున శ్రీ మల్లిఖార్జున పండితుని మనవడు కేదారి పండితునిచే శైవాగమానుసారముగా ప్రతిష్టింపబడినట్లు చెప్పబడుచున్నది. మొదట సమీపకొండపై స్వామివారు దక్షయాగం తదనందరం తపోవనార్థం స్వామివారు కొండపై వెలిసినారని ప్రశస్థి. అందుకు స్వామివారి ఆలయం చుట్టూ సప్తగుండాలు (ఏడు కోనేర్లు) వెలిశాయని చెప్పబడుచున్నది. క్రీ?శ? 1600 ప్రాంతంలో కొంతమంది కుమ్మరులు కొండపైకి ఎడ్లబండ్లు కట్టుకొని పోయియుండిరి. అక్కడ వారు అవసరమగు కర్రలు కొట్టుకొనిన పిదప చూడగా బండ్లు మరియు ఎడ్లు కనిపించలేదట. వారు ఇటుఅటు తిరిగి అలసి ఆ రాత్రి కొండపై నిద్రించినారట. స్వామివారు వారికి స్వన్నంలో కనిపించి నన్నీకొండపై నుండి దించి క్రింద గల ఆలయంలో ప్రతిష్టించమని అజ్ఞాపించెను అంతట వారు శ్రీ మల్లిఖార్జునపండితుని మనవడు కేదారి పండితునిచే ప్రతిష్టించినారట. నాటినుండి నేటి వరకు దేవాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవములు నవాహ్నికంగా శైవాగమోక్తంగా అతి బ్రహ్మోండంగా నిర్వహించబడుచున్నవి. ఈ దేవాలయంలో మకర సంక్రాంతి సర్వదినములలో అతి పెద్ద జాతర జరుగును. ఈ జాతరలో లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఈ ఉత్సవములో సూర్యుడు ధనస్సురాశి నుండి మకరరాశిలో మారే ఈ సమయములో స్వామివారికి జరుగు ఈ బ్రహ్మత్సవములలో మకర సంక్రాంతి రోజున స్వామి వారి సర్వాలంకార నిజదర్శనం చూసిన సర్వపీడల నుండి విముక్తి అగునని శాస్త్ర ఇతోక్తి. బ్రహ్మత్సవములలో 10 వ తేది శనివారం వీరభద్ర స్వామి వారి కళ్యాణం జరిగింది. భోగి పండగ రోజున మ్రొక్కులు సమర్పించి మకరసంక్రాంతి తెల్లవారు ఝామున అనగా ఉత్తరాయణ పుణ్యకాలమందు స్వామివారిని దర్శించుకుంటారు. ఇచ్చట ప్రత్యేకంగా మకరసంక్రాంతి రోజున వందలాది ఎడ్ల బండ్లు తిరుగును. మొదట కుమ్మరుల బండ్లు తిరిగిన తర్వాత మిగితావి తిరుగును. జాతర ముగింపురోజున అగ్నిగుండములు జరుపబడును. ఇందులో వందలాదిమంది భక్తులు నడిచెదరు. దీనిలో నడిచిన వారికి సమస్త శరీర బాధలు తొలగునని వారి ప్రగాఢ నమ్మకం. వీరభద్రుడు కైలాసంనకు క్షేత్ర పాలకుడు కావున భద్రున్ని దర్శించడం వలన బ్రహ్మ రాక్షస, యక్ష, యమదూత, శాకిని, సర్ప, శ్వాస, జ్వరాది, నరఘోష, శతృఘోషలు పలు ఉపద్రవాలనుండి విముక్తి పొందవచ్చునని చెప్పబడుచున్నది. భద్రకాళిని దర్శించడం వలన రోగబాధలు, రుణ బాధలు కూడా మాయమవుతాయని చెప్పుదురు.

# తెలంగాణ జైళ్ల శాఖలో సమగ్ర సంస్కరణలు

- డిజిటల్, పునరావాసంలో గణనీయమైన పురోగతి
- డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 13**

తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖలో 2025 సంవత్సరంలో గణనీయమైన సంస్కరణలు, సాంకేతిక పురోగతి, ఖైదీల పునరావాసం, సిబ్బంది సంక్షేమంలో స్పష్టమైన మార్పులు చోటు చేసుకున్నాయని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ డా. సౌమ్య మిశ్రా ఐపీఎస్ తెలిపారు. తెలంగాణ జైళ్ల శాఖ వార్షిక నివేదిక వివరాలను సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెల్లడించారు. 2025లో మొత్తం జైలు ప్రవేశాలు 11.8 శాతం పెరిగాయని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలు (135.6%) మరియు మద్యం తాగి వాహనం నడిపిన కేసులు (152%) అత్యధికంగా పెరిగినట్లు పేర్కొన్నారు. అయితే విదేశీ ఖైదీల సంఖ్య తగ్గడం గమనార్హమన్నారు.

కోర్టు ఉత్పత్తిలో విప్లవాత్మక మార్పు చోటు చేసుకుందని, 2025లో 69.47 శాతం కేసులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించామని తెలిపారు. ఇది భద్రత, వ్యయం తగ్గింపుతో పాటు న్యాయప్రవేశాన్ని వేగవంతం చేసిందన్నారు. లీగల్ ఎయిడ్ వ్యవస్థ బలోపేతం అయిందని, రాష్ట్ర వ్యాప్తంగా 155 లీగల్ ఎయిడ్ అడ్వకేట్లు, 47 పారా లీగల్ వాలంటీర్లు సేవలందిస్తున్నారని తెలిపారు. జైల్ అదాలత్‌ల ద్వారా 985 మంది ఖైదీలు విడుదలయ్యారని పేర్కొన్నారు. అలాగే పేద ఖైదీలకు బెయిల్ సహాయం పథకం అమలులో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని స్పష్టం చేశారు. పునరావాసమే లక్ష్యంగా తెలంగాణ జైళ్ల శాఖ పనిచేస్తోందని, 2025లో 79 శాతం శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించామని తెలిపారు. జైలు పరిశ్రమల ద్వారా ఖైదీలు రూ.1.63 కోట్లకు పైగా వేతనాలు సంపాదించారని వివరించారు. వడ్డీ లేని రుణాలు ఖైదీలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా నివృత్తి డీ -అడిక్షన్ కేంద్రాలు, సెంటెన్స్ ప్లానింగ్ విధానం, వేస్ట్ టు వెల్త్, తేనెటీగల పెంపకం, పుష్పాల నుంచి అగరబత్తీల తయారీ వంటి వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సంరక్షణలో భాగంగా, ప్రతి ఖైదీకి తప్పనిసరి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, 2025లో 379 శస్త్ర చికిత్సలు, అనేక ప్రత్యేక చికిత్సలు, 13 మెడికల్ క్యాంపులు నిర్వహించామని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో 6,597 మంది ఖైదీలు పాల్గొన్నారు అన్నారు. సాంకేతిక ఆధునీకరణలో భాగంగా సీఐజేఎస్ 2.0 కింద రూ.2.5 కోట్ల విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు, ఐటీ సెల్ ఏర్పాటు, స్వాగతం పోర్టల్, జైళ్ల వెబ్‌సైట్, ఈ-ఆఫీస్, బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ అమలులోకి తెచ్చామని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధిలో సిద్ధిపేట జిల్లా జైలు, కొత్త బ్యారక్స్ పూర్తి, హై సెక్యూరిటీ జైలు మరియు నేషనల్ ప్రిజన్ అకాడమీ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. సిబ్బంది సంక్షేమానికి ఆరోగ్య బీమా, రుణాలు, జీతభత్యాల ప్యాకేజీలు, క్రీడా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ జైళ్ల శాఖకు ఖైదీల పునరావాసం, సమాజంలో తిరిగి కలపడంలో ఉత్తమ పనితీరుకు స్కోచ్ అవార్డు, అలాగే సెంట్రల్ ప్రిజన్ చెర్లపల్లి -- దేశంలోనే ఉత్తమ పరిశుభ్ర జైలుగా గోల్డ్ మెడల్ లభించిందని తెలిపారు. 7వ అఖిల భారత జైళ్ల డ్యూటీ మీట్‌లో తెలంగాణ అత్యధిక బంగారు పతకాలు సాధించి ఓవరాల్ చాంపియన్షిప్ కైవసం చేసుకుని విజేతగా నిలిచిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారని గర్వంగా పేర్కొన్నారు. "తెలంగాణ జైళ్ల శాఖ కేవలం కస్టడీకి పరిమితం కాకుండా, సంస్కరణలు, గౌరవం, సాంకేతికత, పునరావాసం అనే దిశగా ముందుకు సాగుతోంది" అని డీజీపీ డా. సౌమ్య మిశ్రా, ఐపీఎస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వై రాజేష్ ఇన్స్పెక్టర్ జనరల్ జైళ్ళశాఖ, ఎన్ మురళి బాబు ఇన్స్పెక్టర్ జనరల్ జైళ్ళశాఖ, డిఐజి హైదరాబాద్ రేంజ్ డాక్టర్ డి శ్రీనివాస్ మరియు డీఐజీ వరంగల్ రేంజ్ ఎం సంపత్ లు పాల్గొన్నారు.

# డి ఏ విడుదల పట్ల హర్షణీయం

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 13**




పెరుగుతున్న ధరలతో, ఆకాశాన్నంటుతున్న జీవనవ్యయం తో సతమతమవుతున్న పెన్షనర్లకు ఒక విడత కరువుభత్యం ప్రకటన కొంతలో కొంత ఉపశమనం కలిగించిందని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు ఎ. రాజేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి ఎం.వి. నర్సింగరావు, అదనపు ప్రధాన కార్యదర్శి వి. రామమనోహర్, ఆర్థిక కార్యదర్శి బి. నర్సయ్య ఒక సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 2023 జులై నుండి అమలు లోకి వచ్చే ఈ కరువుభత్యం విడతతో రాబోయే పి.ఆర్.సి. సందర్భంలో పెన్షన్ స్థిరీకరణ విషయంలో స్పష్టత వచ్చిందని వారా ప్రకటనలో పేర్కొన్నారు. ఇదే రీతిలో పి.ఆంర్.సి. అమలు, అన్ని ఆసుపత్రులలో నగదు రహిత చికిత్స, 2024 మార్చి తర్వాత పదవీ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనరీ బకాయిల చెల్లింపు లాంటి విషయాలలో సానుకూల దృక్పథంతో ఆయా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వారు ప్రభుత్వానికి మరో మారు విజ్ఞప్తి చేశారు.

# స్కూల్ గేమ్స్‌లో జోషితా మెరుపులు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 13**



రాంచీలో జరిగిన 69వ జాతీయ పాఠశాల క్రీడలు (అండర్-17)లో హైదరాబాద్‌కు చెందిన జోషితా వీరవల్లి కాంపౌండ్ ఆర్చరీ ఒలింపిక్ రౌండ్‌లో స్వర్ణం, క్వాలిఫికేషన్ రౌండ్‌లో రజతం సాధించింది. సీబీఎస్ఈ జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన మహర్షి విద్యా మందిర్ (కొండాపూర్) పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఈ 15 ఏళ్ల విద్యార్థిని, ఒలింపిక్ రౌండ్ (ఎలిమినేషన్) విభాగంలో 150 పాయింట్లకు గాను 142 పాయింట్లు సాధించి, ఉత్తరప్రదేశ్‌కు చెందిన నిష్ఠ గుప్తా (141) మరియు గుజరాత్‌కు చెందిన చేతనా శంకర (139) కంటే ముందు నిలిచింది. వ్యక్తిగత క్వాలిఫికేషన్ రౌండ్‌లో జోషితా 691 పాయింట్లు సాధించి, నిష్ఠ (692) కంటే వెనుకబడి, చేతన (683) కంటే ముందు నిలిచింది. జోషితా కొంపల్లిలోని అరుణ్ ఆర్చరీ అకాడమీలో అంతర్జాతీయ ఆర్చర్, రిఫరీ అరుణ్ కుమార్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతోంది.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి







**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 13**

ధర్మసాగర్ మండలం మల్లక్కపల్లి గ్రామానికి చెందిన చల్లా అశోక్ రెడ్డి తల్లి చల్లా కళావతి (80) ఇటీవల మరణించగా.., మంగళవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కొలిపాక సిద్దమ్మ (85) మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిన్నారపు లత, మాజీ సర్పంచ్ రమేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా తగిలి ఏఎస్ఐ మెడకు తీవ్ర గాయం

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 13**



హైదరాబాద్, వరంగల్ ప్రతి నగరంలో నిషేధిత చైనా మాంజా వినియోగం తగ్గకపోవడం తో మరోసారి ప్రాణాపాయ ఘటనకు కారణం అవుతున్నాయి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో గాలి పటాల కోసం వాడుతున్న ప్రమాదకరమైన చైనా మాంజా వాహనదారులకు తీవ్ర భయాందోళన కలిగిస్తోంది. మంగళవారం ఉదయం ఉప్పల్ ప్రాంతంలో చైనా మాంజా తగిలి ఒక ఏఎస్ఐ మెడకు తీవ్ర గాయం అయ్యింది. నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు నాంపల్లి నుమాయిష్ బందోబస్తు విధులకు హాజరవ్వడానికి ఉప్పల్‌లోని తన నివాసం నుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సౌత్ స్వరూప్ నగర్ వద్దకు చేరుకోగానే గాలిలో వేలాడుతున్న చైనా మాంజా ఆయన గొంతుకు అకస్మాత్తుగా చుట్టుకుంది. వాహనం వేగంగా ఉండటంతో మాంజా గొంతులోకి బలంగా చొచ్చుకెళ్లి తీవ్ర గాయానికి కారణమైంది. దీంతో భారీగా రక్తస్రావం జరిగింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు, తోటి పోలీసులు ఆయనను ఎల్బీనగర్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అదృష్టవశాత్తూ ప్రాణాపాయం తప్పిందని, ఆయన ఆరోగ్యం ప్రస్తుతం స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. పోలీసులు ఇప్పటికే పలుమార్లు హెచ్చరిస్తున్నప్పటికీ చైనా మాంజా, వినియోగం, కొనసాగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు నిషేధిత మాంజాను వాడకుండా సహకరించాలని, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# మత్తు వదిలి మైదానానికి రండి

» యువతకు ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు పిలుపు

» జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బాలాజీ నగర్ జంక్షన్‌లో అవగాహన కల్పించిన ఎమ్మెల్యే నాగరాజు




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 13**

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ బాలాజీ నగర్ జంక్షన్ వద్ద మంగళవారం రోజున అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ సీఐ జువాజీ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా.., వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. హెల్మెట్ సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, అతివేగం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు.

అదేవిధంగా యువత చెడు మార్గాలకు వెళ్లకుండా మంచి మార్గాల్లో నడుస్తూ, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడలు, వ్యాయామం వంటి మంచి అలవాట్లను అలవరుచుకోవాలని, "మత్తు వదిలి మైదానానికి రండి" అంటూ యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, వాహనదారులు, పోలీసు అధికారులు పాల్గొని రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్, కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో భారీగా చేరికలు



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 13

జమ్మికుంట మున్సిపాలిటీ 15 వ వార్డు కేశవపురం కీ సంబంధించిన పలువురు నాయకులు మంగళవారం హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు అధ్వర్యంలో.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ.. దేశంలోనే గర్వించే విధంగా తెలంగాణ రాష్ట్ర పాలన నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

» రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

» మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయాలి

» రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు







తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 13

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,సిఎస్ రామకృష్ణారావులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని విద్యార్థులను ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలను అందిస్తూ పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెల కొల్పుతుందని అన్నారు. జిల్లాల వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, నిర్మాణ పనులు, తదితర అంశాలపై జిల్లాల వారీగా కలెక్టర్లతో సమీక్షించారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. అంతకు ముందు సిఎస్ రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులలో పాల్గొనబోయే అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. తగినంత మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారో లేరో పరిశీలన చేసుకోవాలని సూచించారు. తగినంత సిబ్బంది, సామగ్రి సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి బృందాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లాల వారీగా కలెక్టర్లను పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫోటో ఎలక్టరోల్స్ జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాల వివరాలను సిఎస్ కు జిల్లాల వారీగా కలెక్టర్లు వివరించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి సమ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు సంబందించి జిల్లాలో ఏర్పాట్లను గురించి సీఎస్ రామకృష్ణారావు అడుగగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లా పరిధిలో పరకాల మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు ఉన్నాయని తెలిపారు. ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రదర్శించామని చెప్పారు. ఇప్పటికే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించామని, ఓటర్ల జాబితా పై అభ్యంతరాలను కూడా స్వీకరించి తుది ఓటర్ల జాబితాను ప్రదర్శించినట్లు తెలియజేశారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, రిటర్నింగ్ అధికారులకు ఆర్డర్స్ సిద్ధం చేశామని పేర్కొన్నారు. త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికలకు అంతా సిద్ధం చేసి ఉంచామని తెలియజేశారు.

# విద్యార్థులకు పుస్తకాల పంపిణి





తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 13

సమాజ సేవకురాలు, భద్రకాళి సమేత వీరభద్రస్వామి సేవా సమితి వ్యవస్థాపకురాలు కాసుల అనసూయ రెండవ వర్ధంతి సందర్భంగా.., మంగళవారం కాసుల అనసూయ, వెంకటేశం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులు పుస్తకాలు, నోట్బుక్స్, స్టేషనరీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది కాసుల వినోద్ అధ్యక్షత వహించారు. ప్రముఖ అధ్యాత్మిక వేత్త కాకునూరి సూర్య నారాయణ మూర్తి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు ఉదయమే మేల్కొని వ్యాయామం, చదువుతో పాటు ధ్యానం చేయాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సమయాన్ని కేటాయించి వారిని మంచి మార్గలో పయనించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో సమాజ సేవకులు ధర్మేందర్, ప్రసాద్, వరలక్ష్మి, రాజశేఖర్, గణేష్ నాయక్, ఉదయ్ కుమార్, భాస్కర్ రెడ్డి, శ్యామ్లను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సింపోజియంలో గెలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. వర్షిక, వర్ణిక, విశాల్, వరుణ్, అనన్య, మిథున్, శృతిక లు బహుమతులు పొందారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సూర్యప్రకాష్, ట్రస్ట్ చైర్మన్ కాసుల మల్లికార్జున్, నర్రా విజయభారతి, శ్వేత, స్రవంతి, స్వాతి, లక్ష్మీ, వందన, సంజన, శారద, అండాలు, రాణి, చందు, సతీష్, రమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

# అట్టహాసంగా.. 3వ రోజు జాతీయ ఖోఖో క్రీడా పోటీలు

▪ ఒలంపిక్స్ గేమ్స్ తలపిస్తున్న రైల్వే స్టేడియం క్రీడా వేడుకలు

▪ అన్ని తానై ముందుకు నడిపిస్తున్న రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ సంఘ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి





తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 13

హనుమకొండ కాజీపేట రైల్వే స్టేడియంలో 5 రోజులు నిర్వహించే జాతీయ క్రీడా పోటీలు రోజు రోజు కొలహాలంగా జరుగుతున్న ఖోఖో జాతీయ క్రీడా పోటీలు అందులో భాగంగా.., మూడవ రోజు మంగళవారం కొలహాలంగా నడుస్తున్న క్రీడా పోటీలు కాజీపేట రైల్వే స్టేడియం లో ఐదు రోజుల పాటు నిర్వహించబడుతున్న 58వ జాతీయ స్థాయి సీనియర్ ఖోఖో పోటీలలో భాగంగా మంగళవారం మూడో రోజు కొలహాలంగా ఖో ఖో క్రీడా కారులతో పోటీలు ఉత్సాహంగా నడుస్తున్నాయి. క్రీడాభిమానులతో కాజీపేట పండు గ వాతావరణం తలపిస్తుంది. మూడవ రోజు తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ప్రెసిడెంట్ జంగా రాఘవరెడ్డి ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేసారు. ఈ పోటీలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 2వేల మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.. జాతీయ కోకో క్రీడలు మన గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీక అని, ఈ తరహా సంప్రదాయ క్రీడలు యువతను శారీరకంగా దృఢంగా ఉంచడమే కాకుండా మానసికంగా కూడా బలపరుస్తాయని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు కోకో క్రీడలు మంచి వేదికగా నిలుస్తున్నాయని తెలిపారు. సంప్రదాయ క్రీడలను కాపాడుకోవడం ప్రతి తరపు బాధ్యత అని పేర్కొన్న ఆయన, మన పూర్వీకులు అందించిన ఈ సంపదను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కోకో క్రీడలు గ్రామం--పట్టణం అనే తేడా లేకుండా ప్రజలందరినీ ఒకే వేదికపై కలుపుతున్నాయని, వాటి ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతోందని చెప్పారు. ఇలాంటి సంప్రదాయ క్రీడలకు ప్రభుత్వం పూర్తిస్థాయి మద్దతు అందిస్తుందని, అవసరమైన వసతులు, ప్రోత్సాహకాలు కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో కోకో క్రీడలను జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా ప్రయత్నాలు చేస్తామని వెల్లడించారు. అలాగే మహిళల భాగస్వామ్యాన్ని కూడా ఈ క్రీడల్లో పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. మొత్తంగా జాతీయ కోకో క్రీడలు కేవలం క్రీడలుగా మాత్రమే కాకుండా, మన సంస్కృతి పరిరక్షణకు, యువత ఆరోగ్యానికి, సామాజిక ఐక్యతకు దోహదపడే మహత్తర ఉద్యమంగా మారుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడా కోచ్ లు, వివిధ దేశాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఖోఖో.. క్రీడల్లో మహారాష్ట్ర, రైల్వేస్ జోరు

తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 13



58వ జాతీయ సీనియర్ ఖోఖో ఛాంపియన్షిప్ లో డిఫెండింగ్ ఛాంపియన్లు మూడవరోజు రైల్వేస్, మహారాష్ట్ర జట్లు తమ ఆధిపత్యాన్ని చాటుతున్నాయి. మంగళవారం జరిగిన మహిళల లీగ్ మ్యాచ్లో మహారాష్ట్ర 44-10తో ఉత్తరప్రదేశ్ను చిత్తు చేసింది. పురుషుల విభాగంలో రైల్వేస్ జట్టు 39-12 తేడాతో పుదుచ్చేరిపై ఘనవిజయం సాధించి ప్రీ క్వార్టర్ ఫైనల్కు దూసుకెళ్లింది. క్రీడల్లో విజయం సాధించిన టిం ను రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ సంఘ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అభినందించారు. స్టేడియంలో క్రీడాకారుల విన్యాసాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# ప్రారంభానికి సిద్ధంగా ప్రధాని కార్యాలయం

## సర్వాంగ సుందరంగా రూపు దిద్దుకున్న కొత్త ఆఫీస్

- సేవాతీర్థ్‌లోకి త్వరలోనే మారనున్న మోడీ

న్యూఢిల్లీ,జనవరి 13 తెలుగు వెలుగు

ఢిల్లీలో ప్రతిష్టాత్మక సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ప్రధానమంత్రి కొత్త కార్యాలయం ప్రారంభానికి సిద్ధమైంది. రైసినా హిల్ సమీపంలో అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న ఈ భవన సముదాయంలోకి ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెలలోనే మారే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. నిర్మాణ దశలో 'ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్' గా పిలిచిన ఈ సముదాయానికి కేంద్ర ప్రభుత్వం 'సేవా తీర్థ్' అని నామకరణం చేసింది. ఈ ప్రాంగణంలో మొత్తం మూడు మెయిన్ బిల్డింగులు ఉన్నాయి. ఒకదాంట్లో ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంవో) ఉంటుంది. రెండో భవనం నుంచి కేబినెట్ సెక్రటేరియెట్ విధులు సాగుతాయి. మూడో భవనంలో జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్(ఎన్ఎస్‌సీఎస్)తో పాటు జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ కార్యాలయం ఉంటుంది. కొత్త కార్యాలయంలో విదేశీ ప్రముఖులు, అతిథులతో సమావేశమయ్యేందుకు వీలుగా హై-ఎండ్ రూమ్‌లను రూపొందించారు. ఇవి అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉండటమే కాకుండా.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉన్నాయి. ముఖ్యంగా కేబినెట్ సమావేశాల కోసం ఒక హాలును సిద్ధం చేశారు. అధికారుల మధ్య సమన్వయం పెంచేందుకు 'ఓపెన్ ఫ్లోర్' మోడల్‌ను ఇక్కడ అమలుచేస్తున్నారు. కాగా.. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రధానమంత్రి కార్యాలయం సౌత్ బ్లాక్ నుంచే పనిచేస్తున్నది. తాజా మార్పుతో దశాబ్దాల చరిత్రకు తెరపడనుంది. నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్‌లలో ఉన్న హోం, ఫైనాన్స్, విదేశీ వ్యవహారాలు, రక్షణ శాఖలు ఇప్పటికే కొత్తగా నిర్మించిన 'కర్తవ్య భవన్' కు తరలివెళ్లాయి. ఖాళీ అయిన ఈ పురాతన కట్టడాలను భారీ మ్యూజియంగా మార్చనున్నారు. సేవా తీర్థ్ సమీపంలోనే ప్రధాని కొత్త నివాసం కూడా నిర్మాణం అవుతున్నది. ప్రస్తుతం 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధాని నివాసాన్ని కూడా అక్కడికే మార్చనున్నారు.

# మృతులకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి







తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 13

చిల్పూర్ మండలం వెంకటాద్రిపేట గ్రామానికి చెందిన గాదె అండమ్మ, వడాల ఓదెలు, పోతుల పుష్పనీల మరణించగా.., మంగళవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి పార్థివా దేహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆర్థిక సహాయం అందజేసి వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మొదలైన రాజధాని రగడ జగన్ వ్యాఖ్యలతో పరస్పర విమర్శలు

- లక్ష్యం మేరకు నిర్మాణం సాగితేనే ప్రజల్లో భరోసా

అమరావతి,జనవరి13 తెలుగు వెలుగు

ఇటీవల మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ వ్యాఖ్యలతో మరోమారు రాజధాని రగడ రాజుకుంది. అమరావతిని రివర్ బేసిన్‌లో నిర్మిస్తున్నారని జగన్‌తో పాటు, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలను అధికార పార్టీ నేతలు గట్టిగా తిప్పికొడుతున్నారు. నదీ పరీవాహక ప్రాంతంలో రాజధానిని నిర్మించడం ఏమిటని జగన్ ప్రశ్నిస్తున్నారు. నదులకు, నాగరికతకు మధ్య విడదీయరాని బంధం అనాదిగా ఉందన్న విషయం జగన్‌కు తెలియదని సిఎం చంద్రబాబు ఎదురుదాడికి దిగారు. నదులు ఉన్న చోటే నాగరికత వెల్లివిరిసింది. ప్రపంచంలో అనేక మహా నగరాలు నదీ తీరాలలోనే నిర్మితమయ్యాయి. అనేక నగరాల మధ్య నుంచి నదులు ప్రవహిస్తున్నాయి. అమెరికా ఆర్థిక రాజధానిగా పేరొందిన న్యూయార్క్ నగరం హడ్సన్ నదీ తీరం వెంబడి నిర్మితం కాలేదా? సీన్ నదీ తీరం వెంట ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్, ఇంగ్లండ్ రాజధాని లండన్ నగరం థేమ్స్ నదీ తీరం వెంట, ఇటలీ రాజధాని రోమ్ నగరం టైబర్ నది వెంట, నైలు నదీ తీరంలో ఈజిప్టు రాజధాని కైరో, చైనాలోని షాంఘై నగరం యాంగ్జి నదీ తీరం వెంట నిర్మితమైనవే కదా అని ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఇదే సందర్భంలో సింధూనాగరికత గురించి జగన్ తెలుసుకోవాలన్నారు. తరచుగా లండన్ వెళ్లే జగన్ రెడ్డి అక్కడ థేమ్స్ నదిని చూసే ఉంటారు కదా అని టిడిపి శ్రేణులు విమర్శలకు దిగారు. అంతెందుకు గోల్కొండ నవాబులు హైదరాబాద్ నగరాన్ని మూసీ నది ఒడ్డునే నిర్మించారు కదా అన్నారు. అయితే 2019కి ముందు జగన్ మాట్లాడిన మాటలకు ఇపుడు మాట్లాడే మాటలకు పొంతన లేకుండా ఉంది. సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అంటున్నారు. తాగునీటి అవసరాలు తీరడానికి రాజధాని నదీ తీరంలో నిర్మించాలని గతంలో చెప్పిన విషయాన్ని విస్మరించారు. రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని, కనీసం 30 వేల ఎకరాల భూమి ఉండాలని, అమరావతిని రాజధానిగా ప్రకటించినందున తాను కూడా తాడేపల్లిలో ఇల్లు నిర్మించుకున్నానని చెప్పారు. 2019లో అధికారంలోకి రాగానే రాజధానిని ఒక కులం వారి కోసమే కడుతున్నారని నిందలు వేసారు. అమరావతిని శ్మశానంతో, ఎడారితోనూ పోల్చారు. భూములు ఇచ్చిన రైతులను అనేక విధాలుగా వేధించి అవమానాలకు గురిచేశారు. ఇప్పుడు రివర్ బేసిన్ అనే కొత్త రాగం అందుకున్నారు. తాను అమరావతిని రాజధానిగా వ్యతిరేకిస్తున్నానని స్పష్టంగా చెప్పారు.

# మితిమీరిన వేగం ప్రమాదాలకు కారణం,

● ప్రజలు ప్రభుత్వ నిబంధనలను పాటించాలి: బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,

● మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతిని ధి**

**జనవరి 13, 2026 :** రహదారులపై మితిమీరిన వేగంతో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉంటుందని, వాహనం నడిపేటప్పుడు నిర్దేశిత వేగాన్ని పాటించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం మంచిర్యాల జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో తాండూర్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన సదస్సుకు మంచిర్యాల డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాహనదారులు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, రహదారులపై నిర్దేశిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ తనిఖీలలో కట్టుబడినట్లైతే లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, అయినప్పటికీ వాహనాలు నడిపినట్లయితే సదరు వ్యక్తికి సంబంధించిన లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు రహదారి భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని, కుటుంబ సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన మహిళ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బాధితురాలి కూతురు స్వాతికి బెల్లంపల్లి శాసనసభ్యులు 10 వేల రూపాయలు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ వైన్ షాప్ వద్ద పెట్టిన ఫ్లెక్సీ తో సంబరం చేసుకుంటున్న మద్యం ప్రియులు.

● ఉమ్మడి ఖమ్మం జిల్లా అంతటా ఈ విధానం కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 13 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**

జిల్లాలోఉన్న వైన్ షాపుల వద్ద బ్రాండెడ్ మద్యం ఎమ్మార్పీ రేట్లకు లభించక, బెల్ట్ షాపుల్లో అధిక ధరలు చెల్లించలేక లిక్కర్ అభిమానులు తమ అసంతృప్తిని బహిరంగంగా వ్యక్త పరుస్తున్నారు. ఇది ఇలా ఉండగా పాల్వంచలో, ఓ వైన్ షాప్ వద్ద ఎమ్మార్పీ ధరలకే మద్యం లభించునని ఫ్లెక్సీ పెట్టి ఎమ్మార్పీ రేట్లకు మద్యం అమ్ముతుంటే ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల నుండి కూడా మద్యం ప్రియులు ఎమ్మార్పీ రేట్లకు అమ్ముతున్న వైన్ షాప్ వద్దకు వెళ్లి బ్రాండెడ్ మద్యం రెండు మూడు ఫుల్ బాటిల్స్ ముందస్తుగా కొనుగోలు చేస్తు, జిల్లాలోని అన్ని వైన్ షాపుల వద్ద ఫ్లెక్సీలు పెట్టించి ఎమ్మార్పీ రేట్లకు మద్యం విక్రయించే విధంగా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు కోరుతున్నారు. మున్సిపల్ ఎన్నికలు వస్తున్న ఈసందర్భంగా వైన్ షాపులన్నింటిలో




ఎంఆర్పి రేట్లకు మద్యం విక్రయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలుతీసుకుంటుం దని ప్రజలు, మద్యం ప్రియులు ఆశిస్తున్నారు .

# అశ్వారావుపేటలో కాంగ్రెస్ సర్పంచుల సన్మాన సభలో బీ ఆర్ ఎస్ పార్టీ పై ధ్వజం పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి





**తెలుగు వెలుగు న్యూస్ అశ్వారావుపేట :** అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కర్రుకాల్చి వాత పెట్టినా.. గత పాలకులకు ఇంకా జ్ఞానం రాలేదు. ఒళ్లంతా విషం నింపుకొని రోడ్ల మీద కారుకూతలు కూస్తున్న ఆనాటి 'ప్రభువుల'కు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాలుగోసారి వాత తప్పదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అశ్వారావుపేటలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ మద్దతుదారులైన 60 మంది సర్పంచుల సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పదేళ్ల పాలనలో పేదవాడికి ఇల్లు కట్టించాలనే జ్ఞానం కూడా లేని అప్పటి పాలకులు, ఇప్పుడు అధికారం పోయిందన్న అక్కసుతో సోల్లు వాగుడు వాగుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో నియోజకవర్గానికి కనీసం 10 ఇళ్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు తమ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే మూడుసార్లు చెంప చెళ్లుమనిపించిన ప్రజలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. అశ్వారావుపేట గిరిజన ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధతో తమ ప్రభుత్వం ఇక్కడకు 4,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని, ఇది గిరిజన ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే మేడారం జాతరను 200 ఏళ్ల వరకు చెక్కుచెదరని రీతిలో అద్భుతమైన రాతి కట్టడాలతో పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఇదే క్రమంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజలను ఎక్కడా ఇబ్బంది పెట్టకుండా, గ్రామాల్లో నిస్వార్థంగా సేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న. జూపల్లి రమేష్. చిన్నంశెట్టి సత్యనారాయణ. తుమ్మ రాంబాబు. సుంకవల్లి వీరభద్రరావు. జూపల్లి ప్రమోద్. చిన్న శెట్టి యుగంధర్. ఆకులు శ్రీను. మిండ హరిబాబు. నంద్రు రమేష్.తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన మహేష్ యాదవ్

**వెల్దండ,జనవరి,14(తెలుగు వెలుగు న్యూస్)**

ఏక్వాయ్ పల్లి గ్రామంలో క్రికెట్ పోటీలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ యాదవ్ ప్రారంభించారు అనంతరం, మహేష్ యాదవ్ మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ స్నేహ పూర్వక వాతావరణం నెలకొల్పడానికి ముఖ్యపాత్ర పోషిస్తాయని చెప్పారు, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని యువత చెడు దారులలో వెళ్లకుండా క్రీడల వైపు దృష్టి సారించాలని శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా క్రీడల వల్ల పెంపొందుతుందని గ్రామ యువత క్రీడలలో ప్రతిభ చూపి కడ్తాల్ మండలానికి మంచి పేరు తేవాలని ఆయన అన్నారు, యువకులు క్రీడలపై,



చదువుపై అవగాహన పెంచుకోవాలని, ప్రభుత్వం నిషేధించిన గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు,ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ దీపక్, శ్రీనివాస చారి,నవీన్,మల్లేష్,చంటి, శ్రీశైలం, నరేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 238వ వారం జ్ఞాన పూలమాల కార్యక్రమం నిర్వహణ

**సికింద్రాబాద్, 13 జనవరి తెలుగు వెలుగు న్యూస్,**

ప్రతి మంగళవారం రోజున టీజీఎస్ఆర్టిసి రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతదేశ కార్మికుల తలరాతను మార్చిన మహానాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికిఎస్సీ , ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్ఞాన పూలమాల కార్యక్రమంను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా బహుజన కార్మికులు ఏకమై, అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఈ వారం 238వ జ్ఞాన పూలమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూలమాల నివాళులు అర్పించిన వారు: రాజు (ఏ డి సి), జీవన్, శ్రామిక్ కే రవీందర్ మేకల, రాజేందర్, సుద్దాల సురేష్, ఎం. గోపీ తదితరులు. కార్యక్రమంలో ప్రతి వారం కొత్త వారికి అవకాశం కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ జ్ఞాన పూలమాల వేయవచ్చని



నిర్వాహకులు తెలిపారు.మా తలరాతలు మార్చిన మహానాయకుడికి జ్ఞాన పూలమాల నివాళులు.

## 'జననాయగన్'ను కేంద్రం అడ్డుకుంటోంది: రాహుల్ గాంధీ



ప్రముఖ నటుడు విజయ్ నటించిన 'జననాయగన్' సినిమా వివాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ సినిమాను కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. తమిళ సంప్రదాయాలపై భాజపా ప్రభుత్వం దాడి చేస్తోందని దుయ్యబట్టారు. "విజయ్ సినిమా విడుదల కాకుండా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అడ్డుకుంటోంది. అధికారంతో తమిళ ప్రజల గొంతును నొక్కాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారు. అది ఎప్పటికీ సాధ్యం కాదు" అని రాహుల్ విమర్శించారు. హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వులతో విజయ్ అభిమానులతో సహా, చిత్ర బృందం ఊపిరి పీల్చుకుంది. కానీ, ఆ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. కేసు విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను జనవరి 21వ తేదీకి వాయిదా వేసింది. దీనిపై చిత్ర నిర్మాతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# త్వరలో మరో 9 అమృత్ భారత్ రైళ్లు..

దేశంలో ఇప్పటికే పలు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుపుతున్న రైల్వేశాఖ.. తాజాగా మరికొన్ని రైళ్లను పట్టాలెక్కించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. త్వరలోనే తొమ్మిది కొత్త రైళ్లను ప్రారంభించనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ రైళ్లు ఏయే రూట్‌లలో నడుస్తాయనే విషయాన్ని వెల్లడించారు. మొత్తం తొమ్మిది రైళ్లలో ఏడు రైళ్లను పశ్చిమ బెంగాల్ నుంచి వివిధ రాష్ట్రాలను అనుసంధానం చేస్తూ ప్రారంభించనుండటం గమనార్హం. అయితే, ఈ రైళ్లను ఎప్పుడు ప్రారంభిస్తారనే విషయాన్ని మాత్రం ఆయన పేర్కొనలేదు.

తొమ్మిది రూట్‌లు ఇవే..

గువాహటి (కామాఖ్య) నుంచి హరియాణాలోని రోహ్‌తక్

డిబ్రూగఢ్ (అస్సాం) నుంచి గోమతి నగర్ (లఖ్‌నవూ– యూపీ)

న్యూ జల్పాయిగుడి (పశ్చిమ బెంగాల్) నుంచి తిరుచిరాపల్లి (తమిళనాడు)

న్యూ జల్పాయిగుడి (పశ్చిమ బెంగాల్) నుంచి నాగర్‌కోయిల్ (తమిళనాడు)

అలీపుర్‌ద్వార్ (పశ్చిమ బెంగాల్) నుంచి బెంగళూరు (కర్ణాటక)

అలీపుర్‌ద్వార్ (పశ్చిమబెంగాల్) నుంచి పన్వేల్ (ముంబయి– మహారాష్ట్ర)

సంత్రాగచ్ఛి (కోల్‌కతా– పశ్చిమ బెంగాల్ ) నుంచి తాంబరం (తమిళనాడు)

హావ్‌డా (కోల్‌కతా– పశ్చిమ బెంగాల్) నుంచి ఆనంద్‌విహార్ టెర్మినల్ (దిల్లీ)

సియాల్‌దహ్ (కోల్‌కతా– పశ్చిమ బెంగాల్) నుంచి బెనారస్ (యూపీ)



అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ఫీచర్లు ఇవే..

మొత్తం 22 ఎల్‌హెచ్‌బీ బోగీల్లో 12 స్లీపర్, 8 జనరల్, 2 లగేజీ కోచ్‌లు ఉంటాయి. సీసీటీవీ కెమెరాలు, ప్రతి సీటు వద్ద మొబైల్ ఛార్జింగ్ పాయింట్, సమాచార వ్యవస్థ, బయో వ్యాక్యూమ్ టాయిలెట్లు, సెన్సార్ కుళాయిలు వంటి సదుపాయాలు ఈ రైలులో ఉంటాయి. సుదీర్ఘ ప్రయాణాలకు అనుగుణంగా సౌకర్యవంతమైన సీట్లు, ఎల్‌ఈడీ లైట్లు, ఆధునిక డిజైన్లలో ఫ్యాన్లు, స్విచ్‌లు ఉన్నాయి. ఒకేసారి 1800 మంది వరకు ప్రయాణించే వీలుంటుంది. గరిష్ఠంగా గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి.

# ఘనంగా మానవసేవే మాధవసేవ గ్రూప్ ప్రతినిధి జన్మదిన వేడుకలు





**మేడ్చల్ మల్కాజిగిరి, 13 జనవరి , తెలుగు వెలుగు న్యూస్**

మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన "మానవసేవే మాధవసేవ" గ్రూప్ ప్రతినిధి జంగాల శ్రీరామ్ యాదవ్ 53వ జన్మదిన వేడుకలను గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని చిన్మయ మార్గ్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ గ్రూప్ ప్రతినిధులు, కుటుంబ సభ్యులతో పాల్గొని కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రషీద్, తుపాకుల రమేష్ , పరశురాం, అనిల్ యాదవ్, చెంగాల జయ శ్రీరామ్ యాదవ్, పవన్, జంగాల శంకర్ యాదవ్, క్రాంతి యాదవ్, మంగ, కవిత, శ్రీలత, రాధా, వసంత, జ్యోతి, మాధవి వర్ష తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో శ్రీరామ్ యాదవ్ మరింత ముందుకు సాగాలని సభ్యులు ఆకాంక్షించారు.

# డంపిగ్ యార్డ్ ఎత్తివేయాలని బిజెపి ధర్న

**తెలుగు వెలుగు ప్రతినిధి పి శ్రీనివాస్.**

ఆమనగల్ మున్సిపాలిటీ కమల నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు ను ఎత్తివేయాలి, బీజేపీ నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి. డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ.

ఆమనగల్ లో మున్సిపాలిటీలో 13వ వార్డు కమల నగర్ కాలనీలో నివసిస్తున్న ప్రజలు నివసించే ప్రాంతానికి అతి సమీపంలో మున్సిపల్ అధికారులు అక్రమంగా చెత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేశారు. ఈ డంపింగ్ యార్డు కారణంగా దుర్వాసన వ్యాపించడం, ఈగలు దోమలు విపరీతంగా పెరగడం, పరిసర ప్రాంతాల్లో అనారోగ్య సమస్యలు తలెత్తడం జరుగుతోంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీ వాతావరణం పూర్తిగా కలుషితమై, ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది.



మున్సిపల్ కమిషనర్ శంకర్. దయచేసి ఈ విషయాన్ని తక్షణమే పరిశీలించి, 13వ వార్డు కమల నగర్ కాలనీలో ఉన్న డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలి. భవిష్యత్తులో నివాస ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి. డిమాండ్ చేశారు కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కండె హరిప్రసాద్. మాజి కౌన్సిలర్స్ తదితరులు పాల్గోన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ , జనవరి 13,**



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6 వార్డు బేతాలు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జూనియర్ కాలేజ్ మైదానంలో నిర్వహించిన ముగ్గులపోటీలకు మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 6 వార్డు బేతోలు గ్రామం నుండి పాల్గొన్న మహిళలు బహుమతులను గెలుచుకున్నారు. బిఆర్ఎస్ నాయకులు షేక్ యూసఫ్,ఖాదర్ బాబా, గద్దపాటి సంతోష్,జినుక ఎల్లయ్య, ఆదిముల,హుస్సేన్,షేక్ ఇమ్రాన్, గుండె పెల్లి నవీన్,ఎర్రం వరుణ్,షేక్ రియాజ్,షేక్ మున్న పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,

●వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపేట: బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,

తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 13, 2026:





ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ లతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు/పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేసేందుకు పంట సాగుకు అవసరమైన వ్యవసాయ అధునాతన పరికరాలను అర్హులైన రైతులకు అందించి పంట దిగుబడి పెంచేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమం ఎస్.ఎం.ఎ.ఎం. 2025-26 లో భాగంగా అర్హులైన రైతులకు యాంత్రికరణ పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించి రైతులు అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా లబ్ధి పొందేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. పంట ఉత్పత్తులను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న ఆధునిక పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశానికి అపారమైన యువశక్తి వికసిత్ భారత్ లక్ష్యన్ని సాధించే శక్తిగా మారనుంది

●కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి

తెలుగు వెలుగు న్యూస్, మహేశ్వరం ప్రతినిధి:





భారతదేశానికి అపారమైన యువశక్తి ఉంది వికసిత్ భారత్ లక్ష్యన్ని సాధించే ప్రధాన శక్తిగా మారనుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మహేశ్వరం మండలం పెండ్యాల్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని 25 వ సిల్వర్ జూబ్లీ స్వామి వివేకానంద కబడ్డీ ఛాలెంజ్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి హాజరైన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి అపారమైన మేధాశక్తి ఉందని వికసిత్ భారత్ లక్ష్యన్ని సాధించుతుందన్నారు క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ ఐక్యత,నాయకత్వ, లక్షణాలు పెంపొందుతారని స్వామి వివేకానంద బోధనలు యువత మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే యువతకు ప్రతిభవంతులైన యువ క్రీడాకారులను ప్రోత్సహించడంపై దృష్టి సాధిస్తుందని క్రీడని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పతంగి రాజు గోపాల్ గౌడ్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్,జాతీయ కిషన్ మోర్చా సభ్యుడు పాపయ్య గౌడ్,అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి మండల అధ్యక్షుడుయాదిష్, మాజీ ఎంపీపీ కుండె వెంకటేష్, గ్రామ సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి, టోర్నమెంట్ ఫౌండర్ విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరిజన మోర్చా నాయకులు దేశ్యా నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, మండల ప్రజా ప్రతినిధులు మరియు వివిధ గ్రామస్తులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసమే ముగ్గుల పోటీలు

●గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షలు గుగులోతు కిషన్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 13





మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిగ్నల్ కాలనీ 26 వార్డులో కాంగ్రెస్ పార్టీ మహిళల సారథ్యంలో పొన్న మాధవి అధ్యక్షతన ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీకి ముఖ్య అతిథి గుగులోతు కిషన్ నాయక్ పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతి 2000 రూపాయలు, రెండవ బహుమతి 1500,మూడవ బహుమతి ముగ్గురికి వేయి రూపాయలు చొప్పున, మరియు పాల్గొన్న మహిళలందరికీ 120 మంది కన్సిలేషన్ బహుమతులు గూగులోతు కిషన్ నాయక్ చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. గుగులోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా,రాజకీయ పార్టీలకు అతీతంగా ముగ్గుల పోటీలో మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం సమాజానికి ఆదర్శం, అందరూ కలిసి 26 వార్డు అభివృద్ధికి సామాజిక సేవలకు వార్డులోని మహిళలు,విద్యార్థులు అందరు కలిసి ఐక్యమత్యానికి నిదర్శనంగా నిలవాలని, కులాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా ఎన్నో నిర్వహించాలని కిషన్ నాయక్ 26 వ వార్డు మహిళలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి చెన్నూరు విజయలక్ష్మి, కాంగ్రెస్ మహిళా సీనియర్ నాయకురాలు సత్యమనోరమ్మ, పద్మ, కె వి పి ఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి,26వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి వెంకన్న, దండెం వెంకన్న, మారబోయిన వీరన్న, భూక్య సురేష్, రాపాక పద్మ, కూరపాటి శోభా, రమ్య, బోడ జమున, పద్మ, శ్రీదేవి, సిగ్నల్ కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అట్టహాసంగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

●టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షడు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో

●హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

●తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు

ఎల్కతుర్తి జనవరి 13 తెలుగు వెలుగు





ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ల అధ్యక్షుడు మాట్లాడుతూ...తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా క్యాలెండర్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్,తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లుఘనంగా ఆవిష్కరించడం జరిగింది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో క్యాలెండర్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
అదేవిధంగా తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు చాలా రామారావు,రవీందర్ తో పాటు జిల్లా నాయకులు సురావు బాబురావు, లోనే సతీష్, వంకే రాజు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం కృషి చేస్తుందని, రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. రైతులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపడుతూ, ప్రభుత్వానికి రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తామని వారు పేర్కొన్నారు.

## మంచిర్యాల జిల్లా ల్యాండ్ సర్వే అధికారి (ఏడి) కి వినతిపత్రం అందజేత,

తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 13 :



తెలంగాణ సర్వే అకాడమీ నుండి శిక్షణ పొందిన పాత లైసెన్స్ సర్వేయర్స్ మంచిర్యాల జిల్లా ల్యాండ్ సర్వే అధికారి ( ఏడి) వి. శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి అమలులో భాగంగా లైసెన్స్ సర్వేయర్స్ సేవలు వినియోగించుకోవడం కోసం సిద్ధమైన విషయం వీధితమే. ఈ విషయంలో భాగంగా స్పెల్ -1 శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్స్ తో పాటు కొద్దిమంది పాత లైసెన్స్ సర్వేయర్స్ కి మండలాలు కేటాయించడం జరిగింది. ఇంకా చాలా మందికి లైసెన్స్ ఉండి ప్రయివేట్ గా సర్వే పనులు నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నామని, మా అందరికి కూడా మండల్ అలాట్మెంట్ చేయాలనీ కోరగా వారు సానుకూలంగా స్పందిస్తూ తదుపరి లిస్ట్ లో తప్పకుండా అవకాశం కలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైసెన్స్ సర్వేయర్స్ సదయ్య, సుధాకర్,మల్లేష్,లక్ష్మణ్, మేరాజ్ , మురళి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి MPL సీజన్ 9 విలేజి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన చల్మెడ

తెలుగు వెలుగు న్యూస్ జనవరి 13 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్



వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎజూశ్రీ సీజన్ 9 విలేజ్ క్రికెట్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మనరసింహారావు మంగళవారం ప్రారంభించారు ముందుగా క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకొని క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని తెలిపారు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని యువత క్రీడల్లో రాణించాలని ఆయన తెలిపారు వారి వెంట మేడిపల్లి సర్పంచ్ మకిలి దాసు ఉప సర్పంచ్ తోపారపు అర్జున్,వార్డ్ సభ్యులు కోఆప్షన్స్ సీనియర్ నాయకులు గ్రామ యువత గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## అరైవ్ అలైవ్ క్యాంపెయిన్. పై అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్సై టి యయాతి రాజు

తెలుగు వెలుగు న్యూస్ .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




అశ్వారావుపేట మండలం తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు గాను ప్రారంభించిన.అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ మన కుటుంబాలకు ఒక పియోమైజ్ లోభాగంగా ఈరోజు భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ఎస్పీఆదేశాల మేరకు అశ్వరావుపేట పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాద నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై యయాతి రాజు మాట్లాడుతూ, హెల్మెట్, సీటు బెల్టు ప్రాముఖ్యత. మద్యం సేవించి డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే అనర్థాలను గతంలో ఈ ప్రాంతంలో జరిగిన సంఘటనను ఉదహరిస్తూ వివరించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా గ్రామస్తులను కోరినారు.
ఆ తర్వాత గ్రామస్తులందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞను ఏమంటారు ప్రతిజ్ఞను చేపించడం జరిగింది.ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాజ్ పూర్ లో సంక్రాంతి ముగిసిన ముగ్గుల పోటీలు..





●ఉత్సాహంగా పాల్గొన్న ముగ్గుల పోటీలో మహిళలు గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేసిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్

తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా;

భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు . ముగ్గుల పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు . విజేతలుగా నిలిచిన మహిళలకు గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ చేతుల మీదుగా మొదటి బహుమతి 2500 రూపాయలు , ద్వితీయ బహుమతి 1500 రూపాయలు , తృతీయ బహుమతి 1000 రూపాయల నగదు బహుమతులు అందజేశారు . ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ తాజ్ పూర్ గ్రామ ప్రజలకు , మహిళా సోదరీమణులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు . ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన మహిళలకు , పోటీలో పాల్గొన్న ప్రతి మహిళా సోదరికి శుభాకాంక్షలు తెలిపారు . గ్రామంలోని ప్రతి కుటుంబం ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు . గ్రామ పంచాయితీ పాలక వర్గ సభ్యులకు , గ్రామ సిబ్బందికి , గ్రామ ప్రజలకు భోగి సంక్రాంతి

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ రంగవల్లుల క్రీడోత్సవాలు....

●ప్రజలందరూ సుఖ సంతోషాలతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలి

●లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పాలవరపు సంతోష్

జనవరి 13 తెలుగు వెలుగు న్యూస్ తుంగతుర్తి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన క్రికెట్ మరియు రంగవల్లుల క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించి బహుమతులను ప్రధానం చేసి దానిని ఉద్దేశించి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పాలవరపు సంతోష్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని తెలియజేశారు ఈ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాలను దిగ్విజయంగా చేసినందుకుగాను లైన్స్ క్లబ్ సభ్యులు మరియు పుర ప్రముఖులు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఉండగాని రాము తల్లాడ కేదారి కేతిరెడ్డి గోపాల్ రెడ్డి ఓరుగంటి శ్రీనివాస్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రతి నియోజకవర్గానికి ఒక ఒక జర్నలిస్టుకు కార్పొరేటర్ గా అవకాశం ఇవ్వాలి

- ●భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యంగౌడ్
- ●ప్రతి సమస్యని మొదటగా గుర్తించేది జర్నలిస్టులే తీర్చేది జర్నలిస్టులే
- ●జర్నలిస్టుల సూచనలతోనే అధికారులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వహిస్తున్నారు



**హైదరాబాద్ తెలుగు వెలుగు**

రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈసారి జర్నలిస్టులకు అన్ని నియోజకవర్గాల్లో ఒక డివిజన్ కు కార్పొరేటర్ గా సముచిత అవకాశాలు కల్పించాలి అని భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యంగౌడ్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాకు తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అభివృద్ధి చేయడంలో ఒక జర్నలిస్టుకు తెలిసినట్టు మరి ఎవరికి తెలియదని,

ప్రాంతీయ సమస్యలను ప్రభుత్వాల ముందుకు తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి వారిని రాజకీయంగా ప్రోత్సహించడం ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని సత్యంగౌడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ నియోజకవర్గాల్లో ప్రజలతో నిత్యం మమేకమై ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించగల సామర్థ్యం కలిగి ఉన్నారని,యూనిఫామ్ లేకుండా,జీతాలు లేకున్నా నిస్వార్ధంగా ప్రజాసేవ చేసే జర్నలిస్ట్ లకు రాజకీయ అవకాశాలు కల్పిస్తే ప్రజలకు మరిన్ని సేవాలందించగలరని,ఇప్పటి వరకు కొన్ని నియోజకవర్గాలకే పరిమితమైన అవకాశాలు ఈసారి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జర్నలిస్టులకు అవకాశం ఇవ్వాలని రాజకీయ పార్టీలు ఆదిశగా ఆలోచించాలని, దీనివల్ల రాజకీయాల్లో అభివృద్ధి, పారదర్శకత పెరుగుతాయని జర్నలిస్ట్ సంఘాలు అభిప్రాయం వ్యక్తశీ చేస్తున్నాయని సత్యంగౌడ్ అన్నారు. ఈ అంశంపై రాజకీయ పార్టీల అధిష్టానాలు ఎలా స్పందిస్తాయో, జర్నలిస్టులకు వాస్తవంగా ఎలాంటి అవకాశాలు కల్పిస్తారో వేచి చూడాల్సి ఉంది. అయితే ఈ డిమాండ్ మాత్రం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంటుందనే చెప్పాలి.

# అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలు,,

- ●మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి రత్నాకర్ రావు,,

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 13:**

అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి రత్నాకర్ రావు అన్నారు, భీమారం మండలంలోని పోతనపల్లి కంపార్ట్మెంట్ నెంబర్ 66 లో అక్రమంగా బెండింగ్ వైర్ సహాయంతో విద్యుత్ ఉచ్చులను అమర్చి చుక్కల దుప్పిని చంపిన ఘటనలో భీమారం గ్రామానికి చెందిన అజ్మీర పున్నం, పెనుకుల రమేష్, బాసాని కిష్ట స్వామి, దార వేణి కిరణ్, సెగ్గం గోపాల్, పెనుకుల దేవేందర్ అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు, మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి రత్నాకర్ రావు మాట్లాడుతూ ఏ ఒక్కరు కూడా అటవీ జంతువులకు హాని చేయకూడదని, అటవీ జంతువుల వలన ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని, అటవీ వన్యప్రాణుల ను వేటాడిన, వాటి మాంసాన్ని కొనడం కూడా అటవీ వన్యప్రాణి చట్టం 1972 ప్రకారం



నేరమని, చుక్కల దుప్పిని వేటాడిన కేసులో నిందితులందరినీ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ చెన్నూర్ ముందు హాజరుపరచగా(1) అజ్మీర పున్నం,(2) పెనుకుల రమేష్ అనే ఇద్దరికీ జడ్జి 11 రోజుల రిమాండ్ విధించడంతో ఆదిలాబాద్ జిల్లా జైలుకు తరలించడం జరిగిందని, మిగతా నిందితులు బాసాని కృష్ణస్వామి, దార వేణి కిరణ్, సెగ్గం గోపాల్, పెనుకుల దేవేందర్ అనే వ్యక్తులకు సొంత పూచి కత్తు మీద కండిషన్స్ తో కూడిన బెయిల్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో భీమారం డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి జి. సుధాకర్, పోతనపల్లి బీట్ ఆఫీసర్ జి . బానేష్, భీమారం బీట్ ఆఫీసర్ కె. శివకుమార్, బి. శ్రీకాంత్ పాల్గొన్నారు

# ప్రజా సంక్షమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం,

- ●గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుంది,
- ●మహబూబాబాద్ పట్టణ అభివృద్ధికి 59.62, కోట్లు మంజూరు చేసి 24. కోట్ల13 లక్షల తోపలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ●రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 13**

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షమమే లక్ష్యంగా ప్రభుత్వం సమన్వయంతో అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

మంగళవారం, మహబూబాబాద్ పట్టణ పరిధిలో గల పలు అభివృద్ధి పనులకు గాను శంకుస్థాపనలు, శిలాఫలకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్



రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి మంత్రి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అలాగే శిలాఫలకాలను ప్రారంభించారు.

ఇందులో భాగంగా మహబూబాబాద్ పట్టణంలో గల ఇల్లందు రోడ్ లోని 17వ వార్డులో రూ. 55 లక్షల విలువ కలిగిన సీసీ రోడ్లు, మురుగు కాలువలు, పైపు లైన్ నిర్మాణం, అదే విధంగా బేతోలు పరిధిలోని 6వ వార్డులో రూ. 50 లక్షల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, అలాగే రూ. 7 కోట్లతో బంధం చెరువు సుందరీకరణ పనులు, రూ. 64 లక్షల వ్యయంతో 19వ వార్డులోని పలు అభివృద్ధి పనుల కోసం, అంతే కాకుండా రూ. 40 లక్షల వ్యయంతో 33వ వార్డు, తహసిల్దార్ కార్యాలయం వద్ద అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, రూ. మూడు కోట్లతో 23వ వార్డులో అంతర్గత రోడ్లు, రూ. 59 లక్షల వ్యయంతో జంక్షన్ పరిధిలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, రూ. 12 కోట్ల వ్యయంతో 11వ వార్డులోని నందన గార్డెన్ రోడ్డు నందు హస్తినాపురం కాలనీ అభివృద్ధి, వరద ముంపు నివారణకు మురుగు కాలువల నిర్మాణ పనులు, రూ. 50 లక్షల వ్యయంతో ఇల్లందు రోడ్డులో గల



6, 17వ వార్డు జ్యోతిరావు పూలే జంక్షన్ ప్రాంతం అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, రూ. కోటి రూపాయల వ్యయంతో 32, 18వ వార్డులలో బొడ్రాయి సెంటర్ ప్రాంతం అభివృద్ధి పనులకు, రూ. కోటి వ్యయంతో 13, 14వ వార్డుల్లో మోర్ సూపర్ మార్కెట్ వద్ద బస్టాండ్ రోడ్డు అభివృద్ధి పనులకు గాను శంకుస్థాపనలు చేసి, శిలాఫలకాలు వేసి, పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా నిలుస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిబద్ధతతో అమలు చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షమ పథకాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు,

ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో రోడ్డు భద్రత వారోత్సవ సమావేశం



- ●రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి డీసీపీ ధార కవిత

**ఎల్కతుర్తి జనవరి 13తెలుగు వెలుగు**

రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన సమావేశంలో డీసీపీ ధార కవిత పాల్గొని మాట్లాడారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆమె సూచించారు. రోడ్డు దాటే సమయంలో ఇరువైపులా చూసి జాగ్రత్తగా దాటాలని తెలిపారు.ఇటీవల ఎల్కతుర్తికి చెందిన ఓ పాల వ్యాపారి హెల్మెట్ ధరించకుండా రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటనను ఆమె గుర్తు చేశారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం



కాకుండా వాహనాలను వేగంగా కాకుండా నెమ్మదిగా నడపాలని, బయటకు వెళ్లిన వ్యక్తి సురక్షితంగా తిరిగి ఇంటికి చేరే వరకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.భారీ వాహనాలు నడిపే వారు సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలని, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని ఆమె హెచ్చరించారు. జంక్షన్ల వద్ద రెడ్ లైట్ ఉన్నప్పుడు రోడ్డు దాటవద్దని స్పష్టం చేశారు.మహిళలు, చిన్నపిల్లలు ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, తల్లిదండ్రులు చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, సీఐ రమేష్, ఎస్ఐ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

- ●టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో
- ●హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ఎల్కతుర్తి జనవరి 13**

**తెలుగు వెలుగు**

హనుమకొండ,వరంగల్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు భాస్కర్, ఉపాధ్యక్షులు చాలా రామారావు, రవీందర్‌తో పాటు జిల్లా నాయకులు సురావు బాబురావు, లోనే సతీష్, వంకే రాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రైతుల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతూ, రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.

# ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను పాటించాలి,

- ●మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు,
- ●జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్,

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 13:**

ప్రతి ఒక్క వ్యక్తి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రోడ్డు నియమ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, అప్పుడు ప్రమాద రహిత భారతదేశంగా, తెలంగాణ రాష్ట్రంగా తయారు అవుతాయని జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్ అన్నారు, భీమారం మండల కేంద్రంలో, బూరుగుపల్లి, మద్దికల్ గ్రామాల్లో భీమారం పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రహదారి భద్రత నిబంధనలపై అవగాహన సదస్సుకు హాజరయ్యారు, జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్ మాట్లాడుతూ మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాహనదారులు రహదారి



భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షతంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, రహదారులపై వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని, 18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని వాహనాలకు సంబంధించిన ధ్రువ పత్రాలను కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ తనిఖీలలో దొరికినట్లయితే లైసెన్స్



సస్పెండ్ చేయడం జరుగుతుందని, అయినప్పటికీ వాహనాలు నడిపినట్లయితే సదరు వ్యక్తికి సంబంధించిన లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని ఈనెల 24వ తేదీ వరకు రహదారి భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని కుటుంబ సంక్షమం కోసం కృషి చేయాలని కోరారు, వారి వెంట భీమారం పోలీస్ సిబ్బంది ఉన్నారు

# బీబీనగర్ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిత తనిఖీ...



- ●మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ. శ్రీ అనితా రామచంద్రన్

**తెలుగు వెలుగు న్యూస్:**

మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ. శ్రీ అనితా రామచంద్రన్ భువనగిరి ప్రాజెక్ట్ పరిధిలో.బీబీనగర్ 5.6 వ అంగన్వాడి కేంద్రాలాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయటం జరిగింది.. కేంద్రంలో ఉన్న లబ్ధిదారులతో మాట్లాడి ఆరోగ్యలక్మి భోజనం మెను మరియు సర్వీసెస్ గురించి



ఇంకా అంగన్వాడి సెంటర్లు ఇంకా బాగా నడవాలంటే వసతులు ఏమి కావాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం బీబీనగర్లోని మల్టీ డే కేర్ సెంటర్ ను సందర్శించి వయో వృద్ధులు డే కేర్ సెంటర్లు వినియోగించుకొని సంతోషంగా గడపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. జిల్లా సంక్షమ అధికారి శ్రీ నరసింహ రావు.ఎంజూశీ శైలజ. అంగన్వాడి టీచర్లు తల్లులు పాల్గొన్నారు.

# మహిళలకు ముగ్గుల పోటీలు క్రిస్టల్ టౌన్షిప్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు...

**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

వాసవి క్లబ్ భువనగిరి వారి ఆధ్వర్యంలో క్రిస్టల్ టౌన్ షిప్ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి, ఇందులో జడ్జిలుగా లావణ్య , సుజాత ముగ్గులను పరిశీలించి, ప్రథమ బహుమతి విజేతగా శ్రీమతి దీ రాధిక గారికీ, ద్వితీయ బహుమతి శ్రీమతి గ్. స్వాతి గారికీ, తృతీయ బహుమతి ౣ. మంజుల గెలుచుకోవడం జరిగినది, అని ప్రకటించారు, ఇట్టి కార్యక్రమం లో ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎ104ూ డిస్టిక్ గవర్నర్ వీరేల్లి సతీష్ ,క్లబ్ సీనియర్ సభ్యులు మంచికంటి వెంకటేశం ,



క్యాబినెట్ సెక్రటరీ నూనె కిషోర్ క్యాబినెట్ ట్రెజరర్ ఉప్పల వెంకటరమణ , రీజియన్ చైర్మన్ గుండా నరేందర్ ,ముగ్గులను పరిశీలించారు, మరియుఈ కార్యక్రమం లో రీజియన్ సెక్రటరీ ఆకుల రమేష్ , జోన్ చైర్మన్ పాలకుర్తి



వేణుమాధవ్ , క్లబ్ అధ్యక్షులు బిజ్జాల మహేష్ , ప్రధాన కార్యదర్శి జంగాల హనుమంతరావు, గల కోశాధికారి రాచమల్ల లక్ష్మనారాయణ కేఈసి ఆఫీసర్ కోటగిరి రామకృష్ణ తెలుకుంట్ల వీరయ్య ,క్లబ్ మాజి అధ్యక్షులు మంచికంటి రవి గ, పసుపునూరి మనోహర్,పులిగిళ్ల సోమ చంద్రగుప్తా,కోడిత్యాల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పాలకవర్గం చొరవతో విద్యుత్తు దీపాలతో ముస్తికుంట్ల గ్రామం

- ●సొంత పెట్టుబడితో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు

**బోనకల్, ఖమ్మం జిల్లా, తెలుగు వెలుగు న్యూస్ ప్రతినిధి, జనవరి 13, 2026:**

ముస్తికుంట్ల గ్రామపంచాయతీ పాలకవర్గం తీసుకున్న నిర్ణయాలతో రాత్రివేళల్లో పండుగ వేళ విద్యుత్తు దీపాల వెలుగులతో నూతన శోభను సంతరించుకుంది. వీధి దీపాల ఏర్పాటు వల్ల రాత్రివేళల్లో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు నిర్భయంగా సంచరించగలుగుతున్నారు. అలాగే ప్రమాదాలు, దొంగతనాలు తగ్గే అవకాశం ఉందని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న పంచాయతీ పాలకవర్గం చొరవను ప్రజలు ప్రశంసిస్తున్నారు.



# తంబి 81 వ వర్ధంతి మహోత్సవాలు ప్రారంభం - మొదటి




**పెద్దఅవుట పల్లి, జనవరి 13 తెలుగు వెలుగు ప్రతినిధి సురేష్**

రోజు నవదిన ప్రార్ధనల అనంతరం మూడురోజుల తంబి ఉత్సవాలలో భాగంగా మొదటిరోజున ఉత్సవాలను రెవ పాదర్ ప్రత్తిపాటి మరియదాసు రాఖీవీ ఝుజూ, ప్రొవిన్సియల్ (ఆంధ్ర, ఒరిస్సా, తెలంగాణ) మేరీమాత కపూచిన్ ప్రావిన్స్, ఎనికేపాడు మొదటగా బ్రదర్ జోసఫ్ తంబి సమాధికి పూలమాలవేసి తంబి ఉత్సవాలను ప్రారంభించి సమష్టి దివ్యబలిపూజ సమర్పించారు. దేవుడు అందరినీ ప్రేమించారని తన ప్రాణాన్ని సైతం సిలువలో అర్పించారని, మనం కూడా ఆయన చూపిన మార్గం లో నడుస్తూ సాటివారిని ప్రేమించాలని దయాగుణం, దీనత్వం కలిగివుండాలి అని అప్పుడే మనము పరలోక వారసులవుతామని తెలియచేశారు. మన బ్రదర్ జోసఫ్ తంబి కూడా క్రీస్తు బాటలో నడిచారని అన్ని సుగుణాలను ధరించారని తన శరణు కోరిన వారికి వరాలు, స్వస్థతలు, అద్భుతాలు చేస్తున్నారని తెలియచేశారు. ఆయన మధ్యస్థ ప్రార్థనల ద్వారా ఎన్నో మేలులు జరుగుతున్నాయని తెలిపారు. నేటి దివ్యబలిపూజలో రెవ. ఫాదర్. గంగారపు మరియన్న రాజజీ, వేంపాడు విచారణ కర్తలు ఆధ్వర్యం లో యేసు తిరుహృదయ దేవాలయ గాయకబృందం, వేంపాడు వారు ఆలపించారు. నేటి సమష్టి దివ్యపూజాబలి అనంతరం తంబి నూతన పాటలను మూడింటిని ప్రొవిన్సియల్ రెవ ఫాదర్ ప్రత్తిపాటి మరియదాసు చేతుల మీదుగా రెవ ఫాదర్ దుగ్గుట దేవదాసు మరియు రెక్టర్ రెవ ఫాదర్ జోసఫ్ పాలడుగు కలిసి విడుదల చేశారు.

**దివ్యబలిపూజ సమర్పించిన ప్రొవిన్సియల్ రెవ ఫాదర్ ప్రత్తిపాటి మరియదాసు ని తంబి పుణ్యక్షత్రం రెక్టర్ రెవ పాదర్ జోసప్ పాలడుగు, విచారణ గురువులు అభిలాష్ గోపు కలిసి సన్మానించారు..**

మొదటిరోజు సాయంత్రం 5:00 గంటలకు సమష్టి దివ్యబలిపూజ కపూచిన నూతన గురువులు రెవ.ఫాదర్ భూపతి రవిప్రకాష్, రెవ ఫాదర్ నరిశెట్టి రాజేష్, రెవ ఫాదర్ నాగోతు తంబి జోసప్, రెవ ఫాదర్ వాసి చందు, రేవా. ఫాదర్ సమీర్ బలియర్ సింగ్, రెవ ఫాదర్ సమంత గుంద్రమాజీ సమర్పించారు. దేవుడు తన ప్రేమ హస్తం చాపి మమ్ములను ఎన్నుకున్నారని, దేవుని సేవలో ఎన్ని కష్టాలు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని, దేవుని సేవ చేస్తూ పదిమందిని దేవుని మార్గం లో నడిపిస్తామని తెలియచేశారు. బ్రదర్ జోసఫ్ తంబి జీవితాన్ని ఆదర్శం గా తీసుకుంటామని, ఆయన లానే అవసరతలో ఉన్న వారికి సహాయం చేస్తూ ఐక్యతగా ఉంటూ సేవలో ఎదగడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ సమష్టి దివ్యబలిపూజలో రెవ ఫాదర్ సురేష్ నాయక్ రాఖీవీ ఝుజూ. రెక్టర్ ఆధ్వర్యం లో అసిస్సి ఆశ్రమం,గాయక బృందం, ఎనికేపాడు వారు ఆలపించారు.పూజానంతరం నూతన గురువులకు ప్రొవిన్సియల్ ఫాదర్ ప్రత్తిపాటి మరియదాసు మరియు తంబి పుణ్యక్షత్ర రెక్టర్ ఫాదర్ జోసఫ్ పాలడుగు, విచారణ గురువులు అభిలాష్ గోపు మరియు సహాయక గురువులు కలిసి సన్మానించారు

# మంచినీటి బావుల్లో క్లోరినేషన్: హెల్త్ అసిస్టెంట్ డి.మురళీధర్

**●మాచర్ల మలేరియా సబ్ యూనిట్ వారి ఆధ్వర్యంలో క్లోరినేషన్ నిర్వహణ**

**తెలుగు వెలుగు న్యూస్, మాచర్ల, జనవరి 13.**



పల్నాడు జిల్లా మాచర్ల మండలంలోని కంభంపాడు గ్రామంలో మాచర్ల మలేరియా సబ్ యూనిట్ హెల్త్ అసిస్టెంట్ డి.మురళీధర్, మరియు గ్రామ సెక్రెటరీ సురేష్ బాబు ఆధ్వర్యంలో, మంచినీటి బావుల్లో క్లోరినేషన్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ డి.మురళీధర్ మాట్లాడుతూ.. టైఫాయిడ్, కలరా, డయేరియా, కామెర్లు వంటి వ్యాధులు నీటి ద్వారా వస్తాయని సూచించారు. మంచినీటిని కాచి, చల్లార్చి త్రాగాలని సూచించారు. సెక్రటరీ సురేష్ బాబు మాట్లాడుతూ.. బావులను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తా చెదారం పడకుండా చూడాలని, వాటి వలన నీరు కలిషితం అవుతుందని,తద్వారా వ్యాధులు వస్తాయని సూచించారు. 1.ఒకటి కోడళ్ళ బావి, 2.ఛాయమ బావి, 3.రాములు వారి గుడి బావిలలో క్లోరినేషన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ హెల్పర్ సత్యానందం, గౌరీ శంకర్, బెల్లంకొండ

# భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి కుందుర్పమ్మ.

**●కుందుర్పమ్మ కు రకరకాల పుష్పాలంకరణ.**

**కుందుర్పి జనవరి 13, తెలుగు వెలుగు న్యూస్:**



మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో వెలసిన ప్రజల ఆరాధన దైవంగా విరిజల్లుతున్న గ్రామ దేవత శ్రీ కుందుర్పమ్మ కు శుక్రవారం ఆలయ ధర్మకర్త కుమారులు, ఏ, నరేష్ మహేష్ స్వాములు ఆధ్వర్యంలో ఆదిశక్తి పరాశక్తి అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలును అర్చకుల మంత్రోచ్చరణ నడుమ చేపట్టారు. తొలత అమ్మవారికి పూలమాలతో నిమ్మకాయల హారం ను సుందరంగా అలంకరించారు. అమ్మవారికి ఆకు పూజ, మహా మంగళ హారతి, కుంకుమార్చన, చేశారు. అమ్మవారిని తమను చల్లగా దీవించాలని వారు గ్రామస్తుల అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుందుర్పమ్మ భక్తులు నమ్మితే కొంగు బంగారం అని కోరిన కోరికలు తీర్చే మహిమన్విత శక్తి గల ఆదిశక్తి అని, నియమ నిష్టితో, భక్తిశ్రద్ధలతో కొలిచి పూజిస్తే అలాంటి వారిని చల్లగా ది విస్తుందని తెలిపారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తాధులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ ప్రతులను దగ్దం చేసిన సి ఐ టీ యు

**తెలుగు వెలుగు న్యూస్, విశాఖపట్నం,జనవరి14,**



భోగి మంటల్లో లేబర్ కోడ్స్ ప్రతులు దగ్ధం

కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన కార్మిక లేబర్ కోడ్‌లు తక్షణమే రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో పిఠాపురం కాలనీ కళాభారతి రోడ్డులో భోగి మంట వేసి లేబర్ కోడ్‌లు ప్రతులను దగ్ధం చేసారు. జోన్ కార్యదర్శి పి.వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, త్యాగాలు ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మికచట్టాలు మోడీ ప్రభుత్వం 4లేబర్ కోడ్‌లుగా తెచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్‌లలో కనీసవేతనాల కోడ్, పారిశ్రామి వివాదాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తి భద్రత మరియు ఆరోగ్యానికి సంబంధించిన కోడ్‌లని తెలిపారు. కార్మికుల ప్రయోజనాలకంటే యజమానుల ప్రయోజనాలే మిన్నగా ఈ లేబర్ కోడ్‌లు ఉన్నాయన్నారు. కనీస వేతనం అడిగే హక్కులేదు. యూనియన్ పెట్టే హక్కు, సమ్మెచేసే హక్కు లేకుండా కార్మికవర్గం నష్టపోతుందన్నారు. ఈ లేబర్ కోడ్‌లు రద్దుచేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలను రాష్ట్ర కూటమి ప్రభుత్వం అమలు చేయడాన్ని తప్పుపట్టారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ అధ్యక్షులు డి.అప్పలరాజు, కె.ఎం.కుమార్ మంగళం, కె.కుమారి, ఎ.సింహాచలం, వి.కృష్ణారావు, రాజశేఖర్, హైమ, ప్రజాసంఘాల నాయకులు ఎం.చంటి, ఎం.త్రినాధరావు, జి.వి.ఎన్.చలపతి, ఎం.మౌనిక, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్: సీఐ

**తెలుగు వెలుగు న్యూస్, మదనపల్లి, జనవరి 13:-**

అన్నమయ్య జిల్లా, మదనపల్లి రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి సీఐ రవి నాయక్, ఎస్ఐ మధు రామచంద్రుడు మంగళవారం మీడియాకు తెలిపిన వివరాలు.. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో డిఎస్పీ మహీంద్రా సూచనలతో కురబలకోట మండలం, ముదివేడు ఎస్ఐ మధురామ చంద్రుడు కి అందిన పక్కా సమాచారంపై కురబలకోట రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నాగల రాళ్ళ వద్దకు సోమవారం సాయంత్రం ఎస్ఐ సిబ్బందితో వెళ్లి దాడులు జరిపి ముగ్గురిని పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద రెండు కిలోల గంజాయి సీజ్ చేసి, ఎన్ డి పిఎస్ యాక్టు పై తనపల్లి మేదర్ వీధికి చెందిన తరుణ్, కురుపులకోట మండలం తిట్టు గ్రామం చింతమాకులపల్లి కు చెందిన టి నాగరాజా, మదనపల్లి రామారావు కాలనీకి చెందిన సయ్యద్ వల్లి లతో పాటు అరకులో గంజాయిని సరఫరా చేస్తున్న వ్యక్తి పైన, మరికొందరు వీక్రియతలపైన కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. విచారణ అనంతరం ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. కాగా నిందితులను పట్టుకోవడానికి ప్రతిభ కనబరిచిన ఎస్ఐ మధురామ చంద్రుడు, ఐడి పోలీసులు ప్రసాద్, వెంకటేష్, చక్రి తదితరులను సిఐ అభినందించి, రివార్డులకు ఎస్పీ రికమండు చేసినట్లు సీఐ తెలిపారు.

# పురుషోత్తం మనవరాలు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి ..ఏంపిపి సుదర్శన్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి. తెలుగు వెలుగు న్యూస్ జనవరి 13**



మండలంలోని కోనంపేట కు చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు పురుషోత్తం మనవరాలు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, ఏంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పాల్గొని పాపను దీవించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఎంపిటిసిజగన్ మోహన్ రెడ్డి, జాకీర్, ఉప సర్పంచ్ రాజా రెడ్డి, మైనార్టీ నాయకుడు బాబ్జన్, వైస్సార్సీపీ నాయకులు శంకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రామయ్య, కమలనాభూడు, గేణుగోపాల్, గణేష్,నాగశేషా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర పుటల్లో చెరగని ముద్ర తోట చంద్రయ్య త్యాగం..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి




**తెలుగు వెలుగు న్యూస్,వెల్దుర్తి, జనవరి13 ;**

తెలుగుదేశం పార్టీ నాలుగు దశాబ్దాల చరిత్ర పుటల్లో తోట చంద్రయ్య ప్రాణ త్యాగం చెరగని ముద్ర అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి పునరుద్ఘాటించారు. మంగళవారం వెల్దుర్తి మండల పరిధిలోని గుండ్లపాడులో తోట చంద్రయ్య 4వ వర్ధంతి కార్యక్రమానికి మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. చంద్రయ్య చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి, పార్టీ కోసం చేసిన ప్రాణ త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., ప్రాణం తీస్తారని తెలిసి కూడా.., చంద్రబాబు నాయుడు పేరును స్మరిస్తూ, ఊపిరి వదిలిన త్యాగజీవి కి పార్టీ ఎప్పుడూ ఋణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు




**పుల్లలచెరువు, జనవరి 14 తెలుగు వెలుగు న్యూస్**

మండల కేంద్రమైన పుల్లల చెరువు లో అంగన్వాడి కేంద్రం కోడ్ నెంబర్ 4 లో సంక్రాంతి సంబరాలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్త కే రాణి మాట్లాడుతూ తల్లులను పిలిపించి ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగిందని. పోటీలో గెలిచిన తల్లులకు ప్రైజులు ఇవ్వడం జరిగిందని, అలాగే చిన్నపిల్లలకు భోగిపండ్ల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త వి బేబీ రాణి, సుజాత, హసీనా, తదితరులు పాల్గొన్నారు

# కోదండ రాముని సన్నిధిలో పెన్నా సిమెంట్ అధినేతలు వేణుగోపాల్ రెడ్డి ప్రతాప్ రెడ్డిలు




**ఒంటిమిట్ట, తెలుగు వెలుగు న్యూస్, జనవరి 13:**

రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామున్ని పెన్నా సిమెంట్ అధినేతలు వేణుగోపాల్ రెడ్డి ప్రతాప్ రెడ్డిలో మంగళవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ రంగ మంటపంలో లో అర్చకులు వేద ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి ప్రతాప్ రెడ్డిని మాట్లాడుతూ రామాలయానికి వచ్చే భక్తులకు మూడు పూటలా ఉచిత అన్నదానం ఏర్పాటు చేయాలని డిప్యూటీ ఈవో ప్రశాంతినికోరారు. అన్నదానానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. అంతేగాక సుందరాకాండ ప్రవచనాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సుంకేసుల భాష, సుభాన్ భాష తదితరులు పాల్గొన్నారు

# అర్ధవీడు మండలం అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు




**అర్ధవీడు జనవరి 13 (తెలుగు వెలుగు న్యూస్)**

అర్ధవీడు మండలం అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సంప్రదాయబద్ధంగా బోగిపండ్లు పోయడం, బోగి మంటలు వేయడం, రంగురంగుల ముగ్గులు వేయడం వంటి కార్యక్రమాలు ఉత్సాహంగా చేపట్టారు. ఈ సంబరాల్లో పిల్లలు ఆనందోత్సాహాలతో పాల్గొనగా, వారి తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు కూడా చురుకుగా పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉల్లాసంగా మార్చారు. సంప్రదాయాలు, సంస్కృతి పట్ల చిన్నారులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# కడప ఎంపీ వై. యస్.అవినాష్ రెడ్డి,ని కలసిన బి.టేక్ విద్యార్థి, బి.రుచిత.

**కుందుర్పి , జనవరి 13, తెలుగు వెలుగు న్యూస్ ;**



మండలంలోని నిజావల్లి గ్రామంకు చెందిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, బోయ. మధు, వారి కుమార్తె బోయ. రుచిత,కడప జిల్లా రాజంపేట, అన్నమాచార్య, ఇంజనీరింగ్ కాలేజ్ లో బి.టేక్ సెకెండ్ ఇయర్, చదువు కుంటున్నానని తెలిపారు.. ఈక్రమంలోనే గురువారం కడప ఎంపీ వై యస్ అవినాష్ రెడ్డి వారిని, మర్యాద పూర్వకంగా, కలసారు. బి,టేక్ విద్యాభ్యాసంలో చక్కటి ప్రతిభ కనపరిచేలా రాణించి వున్నత స్థాయికి చేరుకోవాలని యంపి, అవినాష్ విద్యార్థిని బోయ, రుచితను కోరారు. దింతో ఆదిశగా ముందుకు పయనిస్తానని కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ కు విద్యార్థిని ధన్యవాదాలు తెలిపారు.

# వీరభద్ర స్వామి సన్నిధిలో కేంద్ర మంత్రి ప్రత్యేక పూజలు

**తెలుగు వెలుగు – భీమదేవరపల్లి**



ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కిషన్ రావు ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికి అభిషేకాలు నిర్వహించారు పూజల అనంతరం మంత్రిని దేవస్థాన సిబ్బంది ఘనంగా సన్మానించారు. వేద పండితులు ఘన ఆశీర్వాదం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు .దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వీరభద్ర స్వామి కి మొక్కులు చెల్లించినట్లు మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్, సర్పంచ్ సిద్ధమల్ల రమ రమేష్, రాష్ట్ర నాయకులు దొంగల కొమురయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి పృథ్వీరాజ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భీమేశ్వరాలయంలో పగిలిన డ్రైనేజీ పైకప్పులు

## – పట్టించుకోని ఆలయ అధికారులు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి బాలాలయంగా రూపుదిద్దుకున్న భీమేశ్వర స్వామి ఆలయంలో ఎస్పీఎఫ్ గాడ్ రూమ్ పక్కన డ్రైనేజీ పై ఏర్పాటు చేసిన సిమెంట్ పై కప్పులు పగిలిపోయాయి.. ఈ మధ్యకాలంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంట్ పైకప్పులు పగిలిపోవడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాసిరకం పైకప్పులు వేసి తూతు మంత్రంగా పనులు చేపడుతున్నారని పలు హిందూ సంఘాలు మండిపడుతున్నాయి. ఇప్పటికైనా నాణ్యతతో కూడిన పనులు చేపట్టి, మళ్లీ నూతనంగా పై కప్పులు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

# వ్యవసాయ రైతు కూలీలకు స్వెటర్స్ పంపిణీ

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 13:**



రామగుండంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, పాత రామగుండం పాముల పేట గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు కూలీలు ఉదయాన్నే వ్యవసాయ పనులకు వెళ్తూ చీకటి పడ్డాకనే ఇంటికి వస్తున్న సందర్భాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ శీతాకాలం వారు చలికి తట్టుకునేలా వెచ్చదనం ఉండాలని 20 మంది వ్యవసాయ మహిళా రైతు కూలీలకు పల్లికొండ రాజేష్ పలువురు పుర ప్రముఖుల మధ్య స్వెటర్స్ అందజేశారు. అనంతరం పల్లికొండ రాజేష్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్న పంట పండించాలంటే వ్యవసాయ రైతు కూలీల పాత్ర అత్యంత కీలకమని, నాటు దగ్గర నుంచి కుప్పనూర్చే వరకు కలుపు దగ్గర్నుంచి వరి కోత వరకు కూలికి పైకం తీసుకున్నప్పటికీ ఎండనక, వాననక, చలనకా బురదలో దిగి బురద అనే పీల్చుతూ చెమటను చిందిస్తూ వారి రెక్కలను ముక్కలు చేసుకుని శక్తి వంచన లేకుండా కష్టపడుతూ రైతన్నలకు అండదండగా నిలుస్తూ చేస్తున్న వారి సేవలు వెలకట్టలేనివన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న బాగుండాలంటే రైతు కూలీలే రైతన్నకు వెన్నెముకలా నిలుస్తున్నారని, వ్యవసాయ రైతు కూలీల సేవలు అత్యంత ప్రశంసనీయమని, ఈ సందర్భంగా వారికి స్వెటర్స్ అందజేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మహిళా రైతు కూలీలతో పాటు మేడి రాజయ్య,బింగి నరేష్,పల్లికొండ రాజేందర్, గున్నాల శ్రీనివాస్,బొడ్డుపల్లి మహేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బోటింగ్ తో జీవనోపాధి దెబ్బతింటుంది

## – ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు గంగపుత్రుల వినతి



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ గుడి చెరువులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే బోటింగ్ తో తమ జీవనోపాధి దెబ్బతింటుందని వేములవాడ పట్టణానికి చెందిన గంగపుత్రులు మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గంగపుత్రులు మాట్లాడుతూ గుడి చెరువులో చేపలు పట్టుకొని అమ్మడమే జీవనోపాధిగా ఎంచుకున్నామని, గతంలో దేవాలయ అభివృద్ధి కొరకు 35 ఎకరాల చెరువును తీసుకోవడం జరిగిందని, ఇప్పటికీ అంత మొత్తంలో స్థలాన్ని కేటాయించిన అందులో పూడిక తీయలేదని, ప్రస్తుతం ఉన్న చెరువులో బోటింగ్ తో కచ్ వలలు, చేత వలలు తెగిపోయే ప్రమాదం ఉందని, దాంతోపాటు జీవనోపాధి దెబ్బతిని గంగపుత్రుల కుటుంబాలు రోడ్డున పడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సొసైటీ అధ్యక్షులు పంపరి శంకర్, సంఘం అధ్యక్షులు కూర పర్శయ్య, కూర దేవయ్య, గౌరవ అధ్యక్షులు పంపరి దేవయ్య, గంగపుత్ర సంఘం యూత్ అధ్యక్షులు కూర దేవేందర్, కూర ఎల్లయ్య,పంపరి అశోక్, దివిటి శంకర్, దివిటి గణేష్, కూర రాజు, పూస శంకర్, పూస శివ, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం సమరశంఖారావం

- ప్రజల సమస్యలే అజెండాగా ఎన్నికల బరిలోకి
- అవినీతి రాజకీయాలకు ప్రత్యామ్నాయమే సిపిఎం
- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 13**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) -- సిపిఎం అభ్యర్థులు బరిలోకి దిగేందుకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నారని, ప్రజలు చైతన్యంతో ఆలోచించి సిపిఎం అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

మంగళవారం రోజున జమ్మికుంట పట్టణంలో నిర్వహించిన సిపిఎం పట్టణ కమిటీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విస్తృతంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా త్వరలోనే మూడు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సిపిఎం పార్టీ ప్రజా సమస్యలను అజెండాగా చేసుకొని ఎన్నికల బరిలో నిలవనుందని స్పష్టం చేశారు.

పార్టీకి బలమున్న ప్రాంతాల్లో, ప్రజల మద్దతు ఉన్న చోట్ల సిపిఎం అభ్యర్థులను నిలబెట్టి ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పోరాడతామని తెలిపారు.



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఐదు వార్డుల్లో సిపిఎం అభ్యర్థులను కౌన్సిలర్లుగా పోటీ చేయించాలని పట్టణ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

సిపిఎం అభ్యర్థులు గెలిస్తే నీతి, నిజాయితీ, పారదర్శకతతో కూడిన పాలన అందిస్తూ పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారని అన్నారు. సిపిఎం పార్టీ ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ఏడాది పొడవునా ప్రజల మధ్య ఉండి, ప్రజా సమస్యలపై ఉద్యమించే పార్టీ అని పేర్కొన్నారు.

నేటి రాజకీయాలు పూర్తిగా వ్యాపారంగా మారిపోయాయని, లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ఎన్నికల్లో గెలిచి, తిరిగి ఆ డబ్బును లాభాల రూపంలో వసూలు చేసుకోవడమే లక్ష్యంగా చాలా రాజకీయ పార్టీలు పనిచేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.

డబ్బు పంపిణీ, మద్యం పంపిణీ ద్వారా ఓట్లు దండుకొని గెలిచిన నాయకులు తరువాత ప్రజా సమస్యలను, వార్డు అభివృద్ధిని పట్టించుకోవడం లేదని అన్నారు.

అదే సిపిఎం అభ్యర్థులు గెలిస్తే నిత్యం ప్రజల మధ్య ఉండి, నీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు, పేదల హక్కులు వంటి అంశాలపై పోరాటం చేస్తారని చెప్పారు. వార్డు సమస్యల పరిష్కారం కోసం అధికారులను ప్రశ్నించి, అవసరమైతే ఉద్యమాల ద్వారానైనా నిధులు సాధించి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

సిపిఎం పార్టీకి కార్పొరేట్ మద్దతు లేదని, ప్రజలే బలం, ప్రజలే పెట్టుబడి అని అన్నారు. కాబట్టి వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం, పట్టణ భవిష్యత్తు కోసం సిపిఎం పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి, వేయించి గెలిపించాలని ఓటర్లను కోరారు.

ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి శీలం అశోక్, జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, నాయకులు జక్కుల రమేష్, వడ్లూరి కిషోర్, దండిగారి సతీష్, కన్నం సదానందంతో పాటు పట్టణ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తపల్లి ఏరియాలో ముగ్గుల పోటీల పండుగ వాతావరణం

- 25 ఏళ్ల సేవా ప్రస్థానానికి నిదర్శనం
- సాయినాథ్ యూత్ అసోసియేషన్
- యువత సేవా దృక్పథం ప్రశంసనీయం
- ముఖ్య అతిథులుగా టౌన్ సీఐ రామకృష్ణ, దేశిని కోటి

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 13**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ఏరియాలో సాయినాథ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు అత్యంత ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమం మహిళలు, యువత, చిన్నారులతో కళకళలాడింది. రంగురంగుల ముగ్గులు, పూల అలంకరణలు, సాంప్రదాయ వేషధారణలతో కొత్తపల్లి ఏరియా అందంగా ముస్తాబైంది.

ఈ కార్యక్రమానికి జమ్మికుంట టౌన్ సీఐ రామకృష్ణ మరియు ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి ముఖ్య అతిథులుగా హాజరై ముగ్గుల పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సాయినాథ్ యూత్ అసోసియేషన్ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను చేపడుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు.

సాయినాథ్ యూత్ అసోసియేషన్ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం,





అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చేయూతనివ్వడం, పండుగల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచి మంచి మార్గంలో నడిపించడం వంటి కార్యక్రమాలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని అన్నారు. కరోనా కాలంలోనూ సేవా కార్యక్రమాలు నిర్వహించిన సంఘం ఇది అని ప్రత్యేకంగా గుర్తు చేశారు.

కొత్తపల్లి ఏరియా ప్రజలు ఎల్లప్పుడూ ఈ యూత్ అసోసియేషన్‌కు వెన్నంటే ఉండటం వల్లే ఇలాంటి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇలాంటి యువజన సంఘాలు సమాజ అభివృద్ధికి వెన్నెముకలాంటివని, ప్రతి ఒక్కరూ ఇలాంటి సంఘాలను ప్రోత్సహించాలని ముఖ్య అతిథులు కోరారు.

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అందమైన ముగ్గులతో వీధులను కళాశోభితం చేశారు. పోటీల్లో ప్రతిభ చూపిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమం మొత్తం ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎలగందుల సరూప శ్రీహరి, పిట్టల శ్వేత రమేష్, మాజీ వార్డు సభ్యులు బలబత్తుల శ్రీకాంత్తో పాటు సాయినాథ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కందారపు రాజేష్, ఉడుత వెంకటేష్ మరియు యూత్ సభ్యులు బోరల గోపి, ఆకుల సురేష్, తుమ్మ రాజేష్, సురోజ్, శ్రీనాథ్, వేముల వెంకటేష్, గుత్తికొండ శ్రీధర్, గుండా జగదీష్, నూకాల సునీల్, పృథ్వి, అజయ్, భరత్, అనిల్, రంజిత్, ఓజ్జపెల్లి రాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిరిసేడు గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభం

## – గ్రామ భద్రతలో చారిత్రక అడుగు

- సీసీ కెమెరాలు నేర నివారణకు కీలకం -- ప్రతి గ్రామం సిరిసేడు ను ఆదర్శంగా తీసుకోవాలి
- ఏసీపీ హుజురాబాద్ మాదవి స్పష్టం

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట జనవరి 13**



గ్రామాల్లో శాంతి భద్రతలు మరింత పటిష్టంగా ఉండాలనే లక్ష్యంతో, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసేడు గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ (సీసీ) కెమెరాలను ఏసీపీ హుజురాబాద్ మాదవి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, గ్రామస్తుల సమక్షంలో నిర్వహించబడింది.

గ్రామంలో కీలక కూడళ్ల వద్ద, ప్రధాన రహదారులు, దేవాలయాల పరిసరాలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా గ్రామ భద్రత మరింత బలపడనుందని అధికారులు తెలిపారు. ఈ చర్య గ్రామాన్ని నేరరహితంగా తీర్చిదిద్దే దిశగా ఒక మైలురాయిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

సీసీ కెమెరాల అవసరాన్ని వివరించిన ఏసీపీ

ఈ సందర్భంగా ఏసీపీ మాదవి మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో సీసీ కెమెరాలు ఒక విలాసం కాదని, అత్యవసర భద్రతా సాధనమని



పేర్కొన్నారు. చిన్నచిన్న వివాదాల నుంచి పెద్ద నేరాల వరకు ప్రతి సంఘటనకు సీసీ కెమెరాలే నిశ్శబ్ద సాక్షులుగా నిలుస్తాయని అన్నారు. నేరస్తుల్లో భయాన్ని కలిగించి, నేరాలను ముందుగానే అడ్డుకునే శక్తి సీసీ కెమెరాలకు ఉందని ఆమె వివరించారు. అదేవిధంగా, ఏదైనా సంఘటన జరిగితే నిజానిజాలను వెలికితీయడంలో, విచారణను వేగవంతం చేయడంలో సీసీ కెమెరాలు పోలీస్ శాఖకు ఎంతగానో సహకరిస్తాయని తెలిపారు. ప్రజల భద్రతకు, మహిళలు, పిల్లలు, వృద్ధుల రక్షణకు ఇవి ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు.

ప్రతి గ్రామం సిరిసేడు గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

సిరిసేడు గ్రామంలో గ్రామస్తుల స్వచ్ఛంద సహకారంతో, ఐక్యతతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏసీపీ కొనియాడారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి గ్రామం కూడా తమ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే భద్రతా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని ఆమె అన్నారు.

గ్రామస్తులు భద్రత విషయంలో బాధ్యత తీసుకుంటే, పోలీస్ శాఖ--ప్రజల మధ్య విశ్వాసం మరింత పెరుగుతుందని, ఫలితంగా నేరరహిత సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.

గ్రామస్తుల సహకారం అభినందనీయం

సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఆర్థికంగా, శ్రమతో, సమయంతో సహకరించిన సిరిసేడు గ్రామస్తులను ఏసీపీ మాదవి ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ అభివృద్ధి, భద్రత కోసం గ్రామస్తులు చూపిన చొరవ ఇతర గ్రామాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆమె తెలిపారు.

పోలీస్ అధికారుల పాల్గొనడం

ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ కే. లక్ష్మీ నారాయణ, ఇల్లందకుంట ఎస్ఐ ఎం. క్రాంతి కుమార్ పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల పోలీస్ శాఖకు నేర నియంత్రణలో ఎంతగానో సహకారం లభిస్తుందని వారు తెలిపారు. భవిష్యత్తులో గ్రామస్తులతో సమన్వయం పెంచుకొని మరిన్ని భద్రతా చర్యలు చేపడతామని వారు అన్నారు.

ప్రజాప్రతినిధుల హాజరు

ఈ కార్యక్రమంలో సిరిసేడు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు పలువురు గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు. గ్రామ భద్రతకు ఈ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు పేర్కొంటూ, పోలీస్ శాఖకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

భద్రతతో అభివృద్ధి -- సిరిసేడు గ్రామ లక్ష్యం

సీసీ కెమెరాల ప్రారంభంతో సిరిసేడు గ్రామంలో భద్రతా వాతావరణం మరింత మెరుగుపడుతుందని గ్రామస్తులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. భద్రత ఉన్నచోటే అభివృద్ధి సాధ్యమని, ప్రశాంత వాతావరణమే గ్రామ అభివృద్ధికి పునాది అని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

గ్రామాల్లో పోలీస్ శాఖ--ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం రానున్న రోజుల్లో ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతులను నమ్మించి మోసం చేసి సరైన సమయాలలో రైతు భరోసా ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం

**- కేంద్ర ప్రభుత్వ పనులతోటి పబ్బం గడుపుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**- రైతులకు బోనస్ గా ఇస్తానన్న500 రూపాయలుఅందరి రైతులకు బ్యాంకు ఖాతాల్లో వేస్తాను అని మరోసారి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**- మాసాయిపేట బిజెపి మండల అధ్యక్షులు నాగేందర్ రెడ్డి**



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 13**
మెదక్ జిల్లా మాసాయిపేట మండలం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు నాగేందర్ రెడ్డి తెలుగు వెలుగు ప్రతినిధితో చరవాణిద్వారా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పార్టీ రైతులను నిట్ట నిలువునా ముంచుతుందని ఆయన ఆరోపించారు వర్షాకాలానికి సంబంధించి సన్నరకం వడ్లకు 500 బోనసిస్తానని చెప్పిన ఈ ప్రభుత్వం కొద్ది మంది రైతులకు మాత్రమే బోనస్ వేసి మిగతా రైతుల బ్యాంకు ఖాతాల లో బోనస్ రూపాయలు వేయకుండాపంగనామాలు పెట్టి చేతులు దులుపుకునే ఆలోచనలో ఉండే విధంగానే పరిపాలన సాగిస్తున్నారని పండ్లకు కట్టినట్టుగా పరిపాలన తెలంగాణ రాష్ట్ర రైతులకు అర్థం అవుతుందనిగతంలో కూడా ఇలాగే కొద్దిమందికి బోనస్ వేసి ఇంకా చాలామంది రైతులకు బోనస్ వేయకుండా ఎగ్గొట్టిన ఈ కాంగ్రెస్ప్రభుత్వం అలాగే రైతు రుణమాఫీ అని చెప్పి రైతుల ఖాతాల్లో డబ్బులు వేశామని చెప్పి పత్రికలలో ప్రకటన మట్టికి బారు ప్రచారాలను తెలంగాణ రైతాంగ రైతులకు చెప్పుకోవడం వరకే తప్ప ఇంకా చాలామంది రైతు బ్యాంకు ఖాతాలో రూపాయలుపడలేదని రైతులందరూ ఇంకా బ్యాంకులకు వడ్డీ రుణాలు కడుతూనే ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని అలాగే కరెంటు విషయానికి వస్తే నేడుకనీసం 15 గంటలైనా విద్యుత్ ఇవ్వలేని దుస్థితి ఏర్పడిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏదో మేలు చేస్తుందని గొప్పలు చెప్పుకుంటుంది నిజంగా రైతుల పట్ల ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ యాసంగి పంటకు సంబంధించిన రైతు భరోసా వర్షాకాలనికి సంబంధించిన 500 రూపాయల బోనస్ అందరు రైతుల ఖాతాలో వేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నా మనీ తెలంగాణ రాష్ట్రంలో రహదారులు ఎంతో అభివృద్ధి చెందాయి అంటే కేంద్రంలో మోడీ ప్రభుత్వ పరిపాలన వాళ్ళని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క రహదారి అభివృద్ధి చేయడం జరుగుతుంది అని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంతో గత ప్రభుత్వ పరిపాలికులు బి.ఆర్.ఎస్ ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే తెలంగాణ రాష్ట్రంలో పలు రహదారులు ఎన్నో అభివృద్ధి చెందాయని గత ప్రభుత్వ పాలకులు చెప్పుకొని పది సంవత్సరాలు కుటుంబ పరిపాలన పాలించి తెలంగాణ రాష్ట్ర ప్రజల రైతుల రక్తనాళాలను పీల్చుకునే విధంగానే పరిపాలన సాగిందని గత పది సంవత్సరాల పరిపాలించిన బి.ఆర్.ఎస్ పార్టీ ఒక కుటుంబ పరిపాలనని సాగించిందే తప్ప ఎవరికీ వారే యమునా పీడీ అనే విధంగానే అక్రమంగా ఆస్తులనుసంపాదించుకున్నారే తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రజల గోష వేనాడు పట్టించుకోలేరని కేవలం కుక్కకు బొక్క వేస్తే ఎంత విశ్వాసంతో ఉంటుందో అనే సామెతను గత ప్రభుత్వ పాలికలు పాటించారు అందుకే వారు వేల కోట్ల ఆస్తులు సంపాదించుకున్నారే తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలను కించపరిచే విధంగానే 10 సంవత్సరాల పరిపాలన సాగించిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రం ప్రజలు ఓటుతో సమాధానం చెప్పారని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పాటు అయితే ఇందిరమ్మ పరిపాలన సాగుతుందా వచ్చు అనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రజా మీక ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే గత రెండు సంవత్సరాల నుండి గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థి లేక గ్రామ అభివృద్ధి చెందలేదని రెండు సంవత్సరాల అనంతరం గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందకపోవడంతో నిరాశ ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారని రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో గెలుస్తామా లేదా అనే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలికల నాయకులు అయోమయం లో ఉన్నారని ఆయన తెలియజేశారు రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో నర్సాపూర్ నియోజకవర్గంలోని బిజెపి పార్టీ నుండి నిలబడిన అభ్యర్థులకు బిజెపి పార్టీ నాయకులు అందరం సహకరించి మన పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే విధంగానే ఉండాలని ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్తలకు తెలపడం జరుగుతుందని ఆయన తెలియజేశారు

## పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యంతరాలున్నా తప్పనిసరిగా అధికారుల దృష్టికి తీసుకురావాలి

- ఖితపూర్వకంగా అభ్యర్థనలు స్వీకరిస్తాం
-- త్వరితగతిన పరిష్కారం
- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ స్పష్టం





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట :జనవరి 13**
రానున్న ఎన్నికలను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే లక్ష్యంగా రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల సంఘం అథరిటీ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితాను జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలోని నోటీస్ బోర్డులో అధికారికంగా ప్రచురించినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ తెలిపారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి ఓటరుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రానికి చేరుకునే అవకాశాన్ని కల్పించడమే ఎన్నికల యంత్రాంగం ప్రధాన బాధ్యత అని అన్నారు. అందుకే పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో పూర్తి పారదర్శకత పాటిస్తూ ముందస్తుగా డ్రాఫ్ట్ జాబితాను విడుదల చేశామని వివరించారు.
అభ్యంతరాల స్వీకరణకు ప్రత్యేక అవకాశం
పోలింగ్ కేంద్రాల స్థానం, పరిధి, భవనాల అనుకూలత, చేరువ, భద్రత, మౌలిక సదుపాయాలు, వృద్ధులు, వికలాంగులు, మహిళలు, గర్భిణీ స్త్రీలు ఎదుర్కొనే ఇబ్బందులు వంటి అంశాలపై ఎవరైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే వాటిని లిఖితపూర్వకంగా మాత్రమే స్వీకరిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజలు, ఓటర్లు, రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తమ అభ్యంతరాలను అప్లికేషన్ రూపంలో మున్సిపల్ కార్యాలయంలో సమర్పించవచ్చని తెలిపారు.
మౌఖిక ఫిర్యాదులకన్నా వ్రాతపూర్వకంగా అందిన అభ్యర్థనలకే ప్రాధాన్యత ఉంటుందని, అందిన ప్రతి ఫిర్యాదును ఎన్నికల నిబంధనల ప్రకారం సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మహమ్మద్ ఆయాజ్ భరోసా ఇచ్చారు.
ఈ నెల 16వ తేదీ వరకు గడువు
డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు, సూచనలు తెలియజేసేందుకు నేటి నుంచి ఈ నెల 16వ తేదీ వరకు గడువు ఉన్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ గడువు ముగిసిన అనంతరం అన్ని అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, సవరణలు చేసి ఫైనల్ పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రకటించడం జరుగుతుందని వెల్లడించారు.
అనేక కార్యాలయాల్లో డ్రాఫ్ట్ ప్రచురణ
ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించే ఉద్దేశంతో డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను కేవలం మున్సిపల్ కార్యాలయ నోటీస్ బోర్డులోనే కాకుండా ఆర్డీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాల్లో కూడా ప్రచురించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. దీనివల్ల ప్రతి ఒక్కరికీ సమాచారాన్ని సులభంగా పొందే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.
ప్రజల భాగస్వామ్యంతోనే న్యాయమైన ఎన్నికలు
ఎన్నికల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రజల సూచనలు, అభ్యంతరాలే తుది పోలింగ్ కేంద్రాల రూపకల్పనకు పునాది అవుతాయని కమిషనర్ అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటరు బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.
అధికారులు, సిబ్బంది పాల్గొనడం
ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, టీపీవో శ్రీధర్, టీపీఎస్ రాజ్‌కుమార్, టీపీబీవో దీపిక, ఏఈ వికాస్, జేఏవో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు వాణి, భాస్కర్, శ్రీనివాస్‌లతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల వివరాలు, అభ్యంతరాల స్వీకరణ విధానం, రికార్డు నిర్వహణ అంశాలపై అధికారుల మధ్య సమగ్ర చర్చ జరిగింది.
పారదర్శక ఎన్నికల దిశగా కీలక అడుగు
జమ్మికుంట మున్సిపాలిటీలో చేపట్టిన ఈ చర్య రానున్న ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగడానికి దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ అభ్యంతరాలు, సూచనలు అధికారులకు తెలియజేయాలని మున్సిపల్ అధికారులు మరోసారి విజ్ఞప్తి చేశారు.

## బూడిద మాఫియాపై సీపీ చర్యలు తీసుకోవాలి


» బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి కోమళ్ల మహేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 13:**
జాతీయ రహదారులకు ఎన్టీపీసీ బూడిదను చట్టబద్ధ టెండర్ ను పొందిన వారి ద్వారా బూడిదను వెంటనే సరఫరా చేయాలనీ, బూడిద మాఫియాపై రామగుండం సీపీ చర్యలు తీసుకోవాలని బీ జిల్లా ప్రధానకార్యదర్శి కోమళ్ల మహేష్ డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీ సంస్థ నుండి కోట్లాది రూపాయలు బ్యాంకు గ్యారంటీ ద్వారా టెండర్లను పొందిన వారిని బూడిద ప్లాంట్ లో మిషన్ లు పెట్టీ నడుపుకోకుండా.. గత సంవత్సరం కాలంగా ఇక్కడ కొందరు బూడిద మాఫియాగా ఏర్పడి టెండర్ పొందిన వారిని అడ్డుకొని జాతీయ రహదారులకు బూడిద సరఫరా జరుగకుండా చేస్తున్నారని ఆరోపించారు. రామగుండం పోలీస్ కమిషనర్ దీనికి అడ్డుకట్ట వేస్తూ బూడిద అక్రమార్కుల పట్ల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 24 గంటలలోగా చట్టబద్ధ టెండర్ పొందిన వారి ద్వారా బూడిదను జాతీయ రహదారులకు సరఫరా చేయాలని లేదంటే తామే స్వయంగా యాష్ పాండ్ వద్దకు వెళ్లి బూడిదను టిప్పర్లలో నింపి పంపిస్తామని హెచ్చరించారు. తాము బీజేపీ పార్టీ పరంగా రామగుండం సిపికి, కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు, సహాయ మంత్రి ప్రహ్లాద్ యశో నాయక్ కు, కేంద్ర బొగ్గు గనుల శాఖామంత్రి కిషన్ రెడ్డికి, కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుల్వ లక్ష్మీనర్సయ్య, నాయకులు కొండపర్తి సంజీవ్, మిట్టపల్లి సతీష్, ఐత పవన్ కుమార్, సిలివేరి అంజి, ఈదునూరి చిరంజీవి, జనగామ శివరామ కృష్ణ, చెన్నూరి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కార్డు ద్వారా ప్రసూతి ఖర్చులకు రూ.30,000 ఆర్థిక సహాయం

**- సిరసపల్లి గ్రామానికి చెందిన సభాని రేవంతి కుటుంబానికి మేలు**
**- సీఐటీయూ భవన నిర్మాణ జిల్లా నాయకురాలు రాజకుమారి చొరవతో మంజూరు**




**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 13**
కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలనే ఉద్దేశంతో కార్మిక సంఘాలు చేస్తున్న కృషికి మరో స్పష్టమైన ఉదాహరణగా, సిరసపల్లి గ్రామానికి చెందిన సభాని రేవంతి తన కూతురు డెలివరీ నిమిత్తం లేబర్ కార్డు ద్వారా రూ.30,000/- (ముప్పై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని పొందారు.
ఈ ఆర్థిక సహాయాన్ని సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు రాజకుమారి ప్రత్యేక చొరవతో సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేయించి, అన్ని ప్రక్రియలు పూర్తిచేసి మంజూరు చేయించినట్లు తెలిపారు. ప్రసూతి సమయంలో ఎదురయ్యే వైద్య ఖర్చులు, ఆసుపత్రి ఖర్చులు, ఇతర అవసరాలకు ఈ మొత్తం ఎంతో ఉపయోగపడిందని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.
ప్రసూతి సమయంలో కీలకంగా మారిన లేబర్ కార్డు సహాయం
ప్రస్తుత పరిస్థితుల్లో డెలివరీకి సంబంధించిన ఖర్చులు భారీగా పెరిగిన నేపథ్యంలో, పేద కార్మిక కుటుంబాలకు ఈ తరహా ఆర్థిక సహాయం ఎంతో ఊరటనిస్తోందని గ్రామస్తులు తెలిపారు. సభాని రేవంతి కుటుంబం భవన నిర్మాణ కార్మిక వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తుండగా, లేబర్ కార్డు కలిగి ఉండటం వల్ల ప్రభుత్వం అందిస్తున్న ప్రసూతి సహాయ పథకం ద్వారా ఈ మొత్తాన్ని పొందగలిగారని వివరించారు.
డెలివరీ సమయంలో కుటుంబంపై పడే ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, తల్లి--శిశు ఆరోగ్య సంరక్షణకు ఈ సహాయం ఎంతో దోహదపడిందని తెలిపారు.
కార్మికులకు అండగా సీఐటీయూ -- రాజకుమారి పాత్ర ప్రశంసనీయం
ఈ సందర్భంగా సీఐటీయూ భవన నిర్మాణ జిల్లా నాయకురాలు రాజకుమారి మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. లేబర్ కార్డు ఉన్న కార్మికులకు ప్రసూతి సహాయం, ప్రమాద భీమా, వైద్య సహాయం, విద్యా సహాయం వంటి అనేక పథకాలు ప్రభుత్వం ద్వారా అందుబాటులో ఉన్నప్పటికీ, సరైన సమాచారం లేక చాలా మంది వాటిని పొందలేకపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.
అందుకే సీఐటీయూ సంఘం ద్వారా గ్రామ గ్రామాన తిరిగి కార్మికులకు అవగాహన కల్పిస్తూ, అర్హులకు పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. సభాని రేవంతి కుటుంబానికి అందిన ఈ సహాయం తమ ప్రయత్నాలకు ఫలితమని ఆమె పేర్కొన్నారు.
కార్మిక కుటుంబాల్లో ఆనందం
ఈ ఆర్థిక సహాయం అందిన సందర్భంగా సభాని రేవంతి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ, సీఐటీయూ నాయకురాలు రాజకుమారికి కృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయంలో అండగా నిలిచినందుకు ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇటువంటి సహాయం వల్ల కార్మిక కుటుంబాల్లో ధైర్యం, భరోసా పెరుగుతుందని వారు అన్నారు.
లేబర్ కార్డు ప్రాముఖ్యతపై అవగాహన అవసరం
గ్రామంలో పలువురు కార్మికులు మాట్లాడుతూ, లేబర్ కార్డు కలిగి ఉండటం వల్ల ప్రభుత్వం అందించే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని, కానీ ఇప్పటికీ చాలామందికి దాని విలువ తెలియడం లేదని తెలిపారు. ఇలాంటి ఉదాహరణలే మిగతా కార్మికులకు అవగాహన కల్పిస్తాయని అభిప్రాయపడ్డారు.
ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరాల్సిందే
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా, నిజంగా అవసరమైన పేద కార్మిక కుటుంబాలకు చేరాలని సీఐటీయూ నాయకులు కోరారు. కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు వారి కుటుంబాల భద్రతకు ఈ పథకాలు ఉపయోగపడాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు.
సామాజిక భద్రత దిశగా మరో అడుగు
సభాని రేవంతి కుటుంబానికి అందిన రూ.30,000/- ఆర్థిక సహాయం ద్వారా కార్మికుల సామాజిక భద్రత దిశగా ప్రభుత్వం, కార్మిక సంఘాలు కలిసి ముందుకు సాగుతున్నాయనడానికి ఇది మరో నిదర్శనంగా నిలిచింది. ఇలాంటి సహాయాలు మరిన్ని కార్మిక కుటుంబాలకు అందాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులకు శంకుస్థాపన

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని మల్లారం రోడ్డు చౌరస్తా నుండి బతుకమ్మ తెప్ప మీదుగా జగిత్యాల బస్ స్టాండ్(సాయి రక్ష) వరకు 2.60 కోట్లతో నూతన డివైడర్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ కోసం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని వెనుకబడిన వేములవాడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని, పట్టణంలో 2 కోట్ల 60 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ,డివైడర్ నిర్మాణం చేస్తున్నామని, 146 కొత్త పోల్స్ వేసుకుంటూ 3.6 కిలో మీటర్ల మేర నూతన సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామని వేములవాడ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి 15 కోట్లు మంజూరు చేశారని, 1 కోటి రూపాయలతో తిప్పాపూర్ బస్ స్టాండ్ జంక్షన్ అభివృద్ధి చేస్తున్నామని, పట్టణంలో గతంలో నాటిన కొనొకర్పాప్స్ మొక్కలు తొలగించి నూతన మొక్కలను నాటడం జరుగుతుందని, మూడవ బ్రిడ్జి నిర్మాణం,ప్రతి వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని, ప్రజలు కోరిన చోట సీసీ రోడ్లు నిర్మాణం చేస్తున్నామని, మరో రెండు సంవత్సరాల్లో వేములవాడ రూపు రేఖలు మారనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోనె అన్వేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, చంద్రగిరి శ్రీనివాస్, సాగరం వెంకటస్వామి, చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, పోతుగంటి వెంకన్న, ఇన్నారం సాగర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456